# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 148 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం- 06 - జున్- 2025


## బనకచర్లపై ఉత్తమ్, కవిత తప్పుడు ప్రచారం



## చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి

వేసవి సెలవులు కావడంతో

చెరువులో ఈతకెళ్లిన విద్యార్థులు

ఇద్దరు అక్కడికక్కడే మృతి ఆస్పత్రికి

తరలిస్తుండగా మరొకరు



అమరావతి: ఇటీవలే అంబేద్కర్ కోనసీమ జిల్లా కమినిలంక వద్ద 8 మంది యువకులు గోదావరిలో మునిగి ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన మనందరికీ తెలుసు అది మరవకముందే పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలం అయోధ్యలంక పరిధిలోని రావిలంక వద్ద మంగళవారం స్నానం కోసమని ముగ్గురు బాలురు మిగతా..2లో

## హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ట్రంప్ సంచలన నిర్ణయం

అంతర్జాతీయ విద్యార్థుల రాకపోకల విషయంలో ఒక కీలక మార్పుగా పరిగణిస్తున్నారు.

ట్రంప్ ప్రభుత్వం ఇటీవల చేసిన ప్రయత్నాలకు కొనసాగింపుగా ఈ తాజా ఉత్తర్వు



ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకునేందుకు విదేశీ విద్యార్థులు అమెరికాలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తూ బుధవారం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై ఆయన సంతకం చేశారు. ఈ చర్య ట్రంప్ ప్రభుత్వానికి, హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి మిగతా..2లో

## త్వరలోనే బాలికా రక్షక టీం.. మంత్రి సీతక్క ప్రకటన




- మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని మంత్రి సీతక్క చెప్పారు.
- వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు.
- బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతిపై చర్చ

- ఇందిరమ్మ ఇళ్లు భూ భారతిపై కేబినెట్‌లో ప్రధానంగా చర్చిస్తున్నారు.
- పెండింగ్ డీఏ విడుదల అంశంలో కూడా క్లారిటీ వచ్చే అవకాశం ఇచ్చే అవకాశాలు
- కేబినెట్ భేటీ తర్వాత ఉద్యోగులకు సంబంధించి ఒకటి లేదా రెండు పెండింగ్ డీఏలపై ప్రకటన ఉంటుందని
- ప్రధానంగా ఉద్యోగులు సమస్యలు, రైతు భరోసా స్కీమ్ నిధుల విడుదల




హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కేబినెట సమావేశం కొనసాగుతోంది. రాజీవ్ యువ వికాసం, వానాకాలం పంటలు, ఇందిరమ్మ ఇళ్లు భూ భారతిపై కేబినెట్‌లో ప్రధానంగా చర్చిస్తున్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణపై కూడా చర్చ చేస్తున్నట్లు సమాచారం. ఉద్యోగుల సమస్యలపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు

## అమ్మ పేరుతో మొక్క నాటండి.. కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక పిలుపు



- మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు.
- జీవ వైవిధ్య పరిరక్షణ, భవిష్యత్ తరాలకు హరిత భూమిని అందించేందుకు మనమంతా సామూహిక బాధ్యతగా భావించాలని అభిప్రాయపడ్డారు.

ఢిల్లీ: వాతావరణ మార్పులపై పోరాటానికి, భవిష్యత్ తరాల పరిరక్షణకు మొక్కలు నాటడమే శరణ్యమని మిగతా..2లో

## పహల్గామ్ దాడి బాధితులకు ఇంకా న్యాయం జరగలేదు: జైరాం రమేశ్




- కశ్మీర్‌కు వెళ్లనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకున్నారని జైరామ్ రమేశ్ వ్యాఖ్య
- 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టిన కాంగ్రెస్ సీనియర్ నేత

## అంతరిక్షాన్ని అందుకునేలా అడుగులు

# ఏపీలో 2 స్పేస్ పార్కులు

### అంతరిక్ష రంగంపై ప్రభుత్వం అడుగులు

- రాష్ట్రంలో స్పేస్ పార్కుల ఏర్పాటుపై కేంద్ర మంత్రితో చర్చించిన సీఎం చంద్రబాబు
- శ్రీహరికోట సమీపంలో, లేపాక్షి వద్ద ఏర్పాటుకు యోచన
- రాష్ట్రంలో మరో 2 చోట్ల అంతరిక్ష పార్కుల ఏర్పాటు దిశగా ప్రణాళికలు
- లేపాక్షి వద్ద ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అంతరిక్ష పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నారు.




అమరావతి : అంతరిక్షం అవకాశాల గని. వాటిని అందిపుచ్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఈ రంగంలో శ్రీహరి కోట ఓ వెలుగు వెలుగుతుంటే దాన్ని విశ్వవ్యాప్తం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. రాష్ట్రంలో మరో 2 చోట్ల అంతరిక్ష పార్కుల ఏర్పాటు దిశగా ప్రణాళికలు వేస్తోంది.

## జగన్ ప్రభుత్వంలో డిసీసీబీల్లో భారీగా అవినీతి




- డిసీసీబీల్లో అక్రమాలకు చెక్ పెట్టేలా సంఘాలను కంప్యూటరీకరణ చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.
- జూన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ లావాదేవీలపై విచారణ చేయాలని ఆదేశించామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.
- నకిలీ పాస్ పుస్తకాలతో అక్రమంగా కోట్ల రుణాలు తీసుకున్నారని మండిపడ్డారు.

## మసూల బీచ్ ఫెస్ట్.. దక్షిణ భారత దేశంలోనే అతి పెద్దది




- టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర ఉద్ఘాటించారు.
- గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరును మార్చేందుకు మసూల బీచ్ ఫెస్ట్ ద్వారా అడుగులు వేశామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## చెట్లు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది

- అమరావతి పరిధి అనంతవరంలోని ఏడీసీఎల్ పార్కులో వన మహోత్సవం
- మొక్కలు నాటిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి నారాయణ



అమరావతి : చెట్లు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిదని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. అమరావతి పరిధి అనంతవరం ఏడీసీఎల్ పార్కులో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణతో కలిసి సీఎం మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. మొక్కలు నాటిన తరువాత పర్యావరణ పరిరక్షణపై కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. ప్లాస్టిక్ రీసైక్లింగ్?కి తీసుకుంటున్న చర్యలను కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్య సీఎంకు వివరించారు. రీసైక్లింగ్ అంశంలో శాఖల మధ్య సమన్వయం అవసరమని చంద్రబాబు సూచించారు. తీసుకురావాలని సీఎం ఆదేశించారు. మిగతా..2లో

## కోటి మొక్కలు నాటడమే లక్ష్యం

### ఆంధ్రప్రదేశ్‌లో 50 శాతం పచ్చదనం సాధించాలన్న ముఖ్యమంత్రి లక్ష్యం




- నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం
- అమరావతిలోని అనంతవరంలో కార్యక్రమం
- సీఎం చంద్రబాబుతో పాటు హాజరైన పవన్ కల్యాణ్
- పర్యావరణ పరిరక్షణే ధ్యేయమని ఉద్ఘాటన
- వచ్చే ఏడాదిలోగా కోటి మొక్కలు నాటుతానని ప్రతిజ్ఞ

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు అమరావతి ప్రాంతంలోని అనంతవరంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. పర్యావరణ పరిరక్షణకు తన వంతు కృషిగా

## హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ట్రంప్ సంచలన నిర్ణయం

మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. అంతేకాకుండా ఇప్పటికే హార్వర్డ్‌తో సంబంధం ఉన్న అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసే ప్రక్రియను ప్రారంభించే అధికారాన్ని ఈ ఉత్తర్వు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోకు కట్టబెట్టింది. ఇది అమెరికా ఉన్నత విద్యా విధానంలో, అంతర్జాతీయ విద్యార్థుల రాకపోకల విషయంలో ఒక కీలక మార్పుగా పరిగణిస్తున్నారు. క్యాంపస్‌లో యూదు వ్యతిరేకత (యాంటీసెమిటిజం), పౌర హక్కుల ఉల్లంఘనల ఆరోపణల నేపథ్యంలో, విదేశీ విద్యార్థులను చేర్చుకునే హార్వర్డ్ హక్కును రద్దు చేయడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ చేసిన ప్రయత్నాలను ఒక ఫెడరల్ న్యాయమూర్తి కొద్ది వారాల క్రితమే ఇంజంక్షన్ ద్వారా నిరోధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త ఉత్తర్వు వెలువడింది. ఈ కార్యనిర్వాహక ఉత్తర్వుకు మద్దతుగా వైట్ హౌస్ విడుదల చేసిన ప్రకటనలో పలు అంశాలను ప్రస్తావించారు. క్యాంపస్‌లో నెలకొన్న యూదు వ్యతిరేకత, విశ్వవిద్యాలయం వైవిధ్యం, సమానత్వం, చేరిక కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం, పెరుగుతున్న క్యాంపస్ క్రైమ్ రేట్లు, ఫెడరల్ రికార్డుల అభ్యర్థనలకు హార్వర్డ్ అనుగుణంగా వ్యవహరించకపోవడం వంటి కారణాలను అందులో పేర్కొన్నారు. ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలోని 12 దేశాల నుంచి ప్రవేశాన్ని నిషేధించడానికి, అలాగే మరో ఏడు దేశాల నుంచి ప్రవేశాన్ని పరిమితం చేయడానికి ట్రంప్ ప్రభుత్వం ఇటీవల చేసిన ప్రయత్నాలకు కొనసాగింపుగా ఈ తాజా ఉత్తర్వు కనిపిస్తోంది. ఈ నిషేధంపై హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. విద్యా నైపుణ్యం మరియు ప్రపంచ స్థాయి ప్రతిష్ట కోసం తన విభిన్న అంతర్జాతీయ విద్యార్థుల సమూహంపై ఎక్కువగా ఆధారపడే ఈ సంస్థ, గతంలో కూడా విదేశాల నుంచి విద్యార్థులను చేర్చుకునే తమ సామర్థ్యాన్ని దెబ్బతీసే ఫెడరల్ ప్రయత్నాలను సవాలు చేస్తూ న్యాయపోరాటం చేసింది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం విద్యా, దౌత్య వర్గాల్లో తీవ్ర వివాదాన్ని రేకెత్తించింది. ఈ ఉత్తర్వు విద్యా స్వేచ్ఛకు ప్రమాదకరమైన సంకేతమని, ఉన్నత విద్య మరియు పరిశోధనలలో ప్రపంచ నాయకుడిగా అమెరికాకున్న ఖ్యాతిని ఇది దెబ్బతీస్తుందని విమర్శకులు వాదిస్తున్నారు. ఈ నిర్ణయంపై న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉన్నందున... హార్వర్డ్‌లో, ఇతర అమెరికా విశ్వవిద్యాలయాలలో అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై దీర్ఘకాలిక ప్రభావం ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి నెలకొంది.

## చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి

గోదావరి నదిలో దిగి గల్లంతయ్యారు. వీటి నుంచి పూర్తిగా కోలుకోకముందే చిత్తూరు జిల్లాలో మరో ఘటన జరిగింది. వి.కోట మండలం మోట్లపల్లిలో విషాదం చోటు చేసుకుంది. చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. వేసవి సెలవులు కావడంతో ఎనిమిదో తరగతి చదువుతున్న వారంతా ఈతకు వెళ్లారు. నీట మునిగిన వారిని కాపాడేందుకు ఒడ్డున ఉన్న మరికొందరు విద్యార్థులు యత్నించారు. అప్పటికే ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రికి తరలిస్తుండగా మరో విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. మృతులను మోట్లపల్లి గ్రామానికి చెందిన కుషాల్, నిఖిల్, జగన్‌గా గుర్తించారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన వారు ఇద్దరు ఉన్నారు. ముగ్గురు యువకుల మృతి పట్ల మంత్రి మండిపల్లి రాంప్రసాద్?రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేసవి సెలవుల్లో చెరువులో ఈతకు వెళ్లిన విద్యార్థుల మృతి ఎంతో దురదృష్టకరమన్నారు. ఈ విషయం ఆయన్ని ఎంతగానో కలచివేసిందని చెప్పారు. స్థానిక అధికారులతో మంత్రి ఫోన్ ద్వారా మాట్లాడి ఘటనపై వివరాలు ఆరా తీశారు. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

## కోటి మొక్కలు నాటడమే లక్ష్యం

వచ్చే ఏడాది ఇదే రోజు నాటికి రాష్ట్రంలో కనీసం కోటి మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నానని ఆయన ప్రకటించారు. అడవుల్లో కార్చిచ్చులను నివారించడం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణవేత్త కుమెర అంకారావు సేవలను పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "14 ఏళ్ల వయసులో ప్లాస్టిక్ వ్యర్థాలు తిని ఒక పక్షి చనిపోవడం చూసి చలించిపోయి, మూడు దశాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణకు అంకితమైన కుమెర అంకారావు గారి నిబద్ధత ప్రశంసనీయం. ఆయనకున్నంత అర్హత బహుశా నాకు లేదేమో అనిపిస్తుంది" అంటూ పవన్ వినమ్రంగా వ్యాఖ్యానించారు. నల్లమల అడవుల పరిరక్షణ కోసం అంకారావు చేస్తున్న కృషి తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. అటువంటి వ్యక్తిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, అధికారులకు పవన్ ధన్యవాదాలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు స్ఫూర్తి అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. "చెట్టు-నీరు" వంటి కార్యక్రమాల ద్వారా చంద్రబాబు పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేశారని, ఆయన మార్గదర్శకత్వంలో పర్యావరణ మంత్రిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని చెప్పారు. "ప్రస్తుతం అటవీ, పర్యావరణ శాఖల బాధ్యతలు నా వద్ద ఉన్నాయి. వచ్చే ఏడాది ఇదే సమయానికి కోటి మొక్కలు నాటడమే కాకుండా, అడవుల్లో కార్చిచ్చులను అరికట్టి, గొర్రెలు, మేకల కాపరులకు అవగాహన కల్పించి, అడవుల నరికివేతను తగ్గించి, అప్పుడు మరింత అనుభవంతో మీ ముందుకొచ్చి మాట్లాడతాను" అని పవన్ కళ్యాణ్ అన్నారు. చెట్లు మన జీవితంలో ఎంత కీలకమో వివరిస్తూ, "ఒకప్పుడు ఇళ్లకు దారి చెప్పాలంటే మర్రిచెట్టునో, గోరింటాకు చెట్టునో ఆనవాలుగా చెప్పేవాళ్ళం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. చెట్లు లేని జీవితాన్ని ఊహించుకోలేం. అవి కేవలం పక్షులకే కాదు, ప్రతి ఒక్కరికీ ఆధారం" అని పవన్ కళ్యాణ్ గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 50 శాతం పచ్చదనం సాధించాలన్న ముఖ్యమంత్రి లక్ష్యాన్ని చేరుకోవడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. "ముఖ్యమంత్రి గారు మా అందరికీ రాష్ట్రంలో 33 శాతం కాకుండా, 50 శాతం అటవీ విస్తీర్ణం ఉండాలని లక్ష్యం నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్‌ను పర్యావరణ పరిరక్షణలో, అటవీ సంరక్షణలో, నగర వనాల్లో తలమానికంగా నిలపడానికి మనమందరం కృషి చేద్దాం" అని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చే సూచనలు, సలహాలు స్వీకరించి, వచ్చే ఏడాదికి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకుని ఆయన మెప్పు పొందేలా పనిచేస్తామని పవన్ కళ్యాణ్ తన ప్రసంగాన్ని ముగించారు.

### అమ్మ పేరుతో మొక్క నాటండి..

## కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక పిలుపు

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగా భారతీయ పౌరులందరూ తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు(గురువారం) న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లోని తన అధికారిక నివాసంలో బండి సంజయ్ మొక్కలు నాటారు. తన కార్యాలయ సిబ్బందితో కూడా మొక్కలు నాటించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మొక్కల పెంపకం ద్వారా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు బండి సంజయ్ కుమార్. వాతావరణ మార్పులపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని బండి సంజయ్ కుమార్ అన్నారు. అలాగే జీవ వైవిధ్య పరిరక్షణ, భవిష్యత్ తరాలకు హరిత భూమిని అందించేందుకు మనమంతా సామూహిక బాధ్యతగా భావించాలని అభిప్రాయపడ్డారు. అందులో భాగంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగితోపాటు ప్రతీ భారతీయ పౌరుడు 'ఏక్ పేడ్ మాకే నామ్' నినాదంతో తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు. తద్వారా పర్యావరణ పరిరక్షణ అనేది ఇంటి నుంచే ప్రారంభమవుతుందని, తల్లుల అనురాగానికి, పోషణకు గుర్తుగా మొక్కలు నాటడం ఒక అర్థవంతమైన నివాళి అవుతుందని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## పహల్గామ్ దాడి బాధితులకు ఇంకా న్యాయం జరగలేదు: జైరాం రమేశ్

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఇంతవరకు న్యాయం జరగలేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి జైరాం రమేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో పోస్ట్ ద్వారా బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. జాతీయ భద్రత విషయంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. పహల్గామ్ ఉగ్రదాడి దోషులను ఇంకా పట్టుకోలేదని విమర్శించారు. ఆ ఉగ్రవాదులను పట్టుకుని శిక్షించినప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి చినాబ్ వంతెనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేసేందుకు శుక్రవారం కశ్మీర్‌కు వెళ్లనున్న నేపథ్యంలో జైరామ్ రమేశ్ 'ఎక్స్' వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ దాడిలో పాల్గొన్న ఉగ్రమూక 2023 డిసెంబర్‌లో పూంచ్‌లో, 2024 అక్టోబర్‌లో గుల్‌మార్గ్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడుల్లోనూ పాల్గొన్నట్లు కొన్ని నివేదికలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. పహల్గామ్‌లో అమాయకుల ప్రాణాలు బలి తీసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## మసూల బీచ్ ఫెస్ట్.. దక్షిణ భారత దేశంలోనే అతి పెద్దది

మచిలీపట్నం: ఏపీలో బీచ్ టూరిజం అభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. మసూల బీచ్ ఫెస్టివల్ ద్వారా తొలి అడుగు వేశామని తెలిపారు. మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో ఇంత పెద్ద బీచ్ ఫెస్ట్ నిర్వహించడం గర్వంగా ఉందని తెలిపారు. దక్షిణ భారత దేశంలోనే మసూల బీచ్ ఫెస్ట్ అతి పెద్దదని అన్నారు. ఇవాళ(గురువారం) మసూల బీచ్ ఫెస్టివల్‌ని మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర ఉద్ఘాటించారు. 2018లో మసూల బీచ్ ఫెస్టివల్ అత్యంత ఘనంగా నిర్వహించామని.. కానీ గత వైసీపీ పాలకులు నాశనం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీచ్‌లోకి రావడానికి కూడా లేకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరును మార్చేందుకు ఈ ఫెస్ట్ ద్వారా అడుగులు వేశామని చెప్పారు. అమరావతిలోని అసెంబ్లీ నమూనాను ఫెస్టివల్‌కి వచ్చేవారికి కనువిందు చేసేలా ఏర్పాటు చేశామని వెల్లడించారు మంత్రి కొల్లు రవీంద్ర. పింగళి వెంకయ్యని స్మరించుకుంటూ.. అతి పెద్ద జాతీయ జెండా ఏర్పాటు చేసుకున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే పండుగలో అడ్వెంచర్ స్పోర్ట్స్, పారా గ్లైడింగ్, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్‌తో సహా చాలా ఏర్పాట్లు చేశామని అన్నారు. దేశంలోని అన్ని రుచులు ఒకే చోట అందించబోతున్నామని చెప్పుకొచ్చారు. స్వదేశీ దర్శన్ కింద నిధులు తీసుకొచ్చి టూరిజం అభివృద్ధికి అధికారులు సహకారం అందించాలని కోరారు. హోటల్స్, రిసార్ట్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బందరు పోర్టుని పూర్తి చేసి బందరు భవిష్యత్తుని మారుద్దామని పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు విచ్చేసిన వారికి మన ఆతిథ్యం ఎలా ఉంటుందో చూపిద్దామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు కాగా, మంగినిపూడి బీచ్‌లో ఇవాళ్టి(గురువారం) నుంచి నాలుగురోలపాటు మసూల బీచ్ ఫెస్టివల్ జరగనుంది. జాతీయ జెండా ఆవిష్కరణ, క్రీడాకారులతో మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేశ్ భారీ ర్యాలీ నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని మంత్రులు ప్రారంభించారు. బీచ్ ఫెస్టివల్‌లో బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, కయాకింగ్ వంటి పోటీలు నిర్వహించనున్నారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా 80 అడుగుల అమరావతి ముఖద్వారం, పర్యాటకులని ఆకర్షిస్తూ పలు రకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు.

# అంతరిక్షాన్ని అందుకునేలా అడుగులు - ఏపీలో 2 స్పేస్ పార్కులు

మొదటి పేజి తరువాయి



ఇప్పటికే దీనిపై సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రి జితేందర్ సింగ్‌తో చర్చించారు. భాగస్వామ్యంతో పరిశ్రమలు ఏర్పాటు: ప్రస్తుతం అంతరిక్ష కేంద్రం ఉన్న శ్రీహరికోట సమీపంలోనే ఒక పార్కు, అనంతపురం జిల్లాలోని లేపాక్షిలో మరోక పార్కు ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకునే ఇస్రో మాజీ అధిపతి డాక్టర్ సోమనాథ్‌ను ప్రభుత్వ సలహాదారుగా నియమించారు. ఆయన ఆధ్వర్యంలోనే అంతరిక్ష రంగంపై ప్రభుత్వం అడుగులు వేస్తుంది. శ్రీహరికోట దగ్గర్లో వాహక నౌకలతోపాటు కీలకమైన ప్రొపెలెంట్ లాజిస్టిక్ తయారీ చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. లేపాక్షి వద్ద ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అంతరిక్ష పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నారు. జాప్యం లేని ప్రయోగాల కోసం: తిరుపతి జిల్లాలోని శ్రీహరికోటలో రాకెట్ కేంద్రం ఉన్నప్పటికీ దానికి కావాల్సిన సామగ్రి తమిళనాడు, కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాల నుంచి తీసుకొస్తున్నారు. అక్కడ నుంచి శ్రీహరికోటకు తీసుకొచ్చేందుకు ఎక్కువ సమయం పడుతోంది. ఇంకా దీనివల్ల ప్రయోగాలు ఆలస్యం అవుతున్నాయి. వీటిన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్?లోనే అంతరిక్ష పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ విషయం కేంద్ర మంత్రితో చర్చించగా ఆయన కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. నూతన పాలసీతో: తమిళనాడు, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాలు తమ సొంత అంతరిక్ష పాలసీల రూపకల్పనలో ముందు వరుసలో ఉన్నాయి. ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్(ఇన్‌స్పేస్) కూడా అక్కడ వాహకనౌకలు, ఉపగ్రహాలు, పరికరాల తయారీపై దృష్టి పెట్టాయి. గుజరాత్ ఉపగ్రహాలు, పేలోడ్‌లపై, తమిళనాడు వాహకనౌకలపై దృష్టి పెట్టాయి. కర్ణాటక ఇప్పటికే ఇస్రోకు సంబంధించిన కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారింది. దేశంలోనే ఏకైక స్పేస్ పోర్టు ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం రావాల్సినంత గుర్తింపు ఇంకా రాలేదు. అందుకే సీఎం చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నూతన పాలసీతో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నారు. శ్రీసిటీలో రాకెట్ పరిశ్రమలు: ఇప్పటికే శ్రీసిటీలో రాకెట్ ప్రయోగాలకు సంబంధించిన వీఆర్‌వీ (స్వదేశీ ద్రవ హైడ్రోజన్ నిల్వ ట్యాంక్), డానియేల్ ఇండియా (మొబైల్ లాంచ్ పెడెస్టల్స్ బిల్డర్లు), రోటోలోక్ (ఘన ఇంధన ఇంజిన్ల కోసం వాల్వులు), టీహెచ్‌కే ఇండియా (చంద్రయాన్-3లో వినియోగించిన లీనియర్ మోషన్ గైడ్‌లు), నోవా ఎయిర్ (ద్రవ ఆక్సిజన్ సరఫరా), వాల్ మెట్ ఇంజినీరింగ్(ఏరోస్పేస్ గ్రేడ్ మిశ్రమ లోహాల ప్రాసెసర్లు), సిద్ధార్థ లాజిస్టిక్స్(సున్నితమైన ఇస్రో పేలోడ్ లాజిస్టిక్‌లు) సంబంధించిన పరిశ్రమలు ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో ఆంధ్రా షుగర్స్ ప్రొపెలెంట్ యూనిట్ ఉంది. వీరు ఇస్రోకు ఎప్పటి నుంచో రాకెట్ ఇంధనం (ఎంఎంహెచ్, యూడీఎంహెచ్)ను సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే.

# జగన్ ప్రభుత్వంలో డీసీసీబీల్లో భారీగా అవినీతి

మొదటి పేజి తరువాయి



గుంటూరు జిల్లా: గత జగన్ ప్రభుత్వంలోని ఐదేళ్లు డీసీసీబీలని అవినీతిలో కురుకుపోయేలా చేశారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. గుంటూరు, విజయవాడ డీసీసీబీల్లో భారీగా అవినీతికి పాల్పడ్డారని షాకింగ్ కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వంలో డీసీసీబీల్లో అవినీతిపై హౌస్ కమిటీ నియమించి విచారణ చేయిస్తున్నామని చెప్పారు. నకిలీ పాస్ పుస్తకాలతో అక్రమంగా కోట్ల రుణాలు తీసుకున్నారని మండిపడ్డారు. వారందరిపై విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మంత్రి అచ్చెన్నాయుడు. ఇవాళ(గురువారం) గుంటూరు జిల్లా సహకార బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జిగా మక్కెన మల్లికార్జునరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు రైతులకు మేలు చేయాలని సహకార వ్యవస్థ తీసుకొచ్చారని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు సహకార వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలపై చర్చించారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలోని ఐదేళ్లు ఎన్నిక లేదు.. ఆడిట్ లేకపోవడంతో పెద్దఎత్తులో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. సహకార వ్యవస్థను గాడిలో పెట్టాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని తెలిపారు. బ్యాంక్ చైర్మన్‌ను నియమిస్తున్నామని.. త్వరలో సంఘాల సభ్యులను కూడా నియమిస్తామని ప్రకటించారు. గత జగన్ ప్రభుత్వంలో సభ్యత్వ నమోదులోనూ ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు. డీసీసీబీల్లో అక్రమాలకు చెక్ పెట్టేలా సంఘాలను కంప్యూటరీకరణ చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఇప్పటికే 98 శాతం కంప్యూటరీకరణ పూర్తి చేశామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. జూన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ లావాదేవీలపై విచారణ చేయాలని ఆదేశించామని చెప్పారు. రైతులకు ఖరీఫ్‌లో రుణాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. కౌలు రైతులకు నూరు శాతం రుణాలు ఇస్తామని మాటిచ్చారు. డీసీసీబీకి ఉన్న చెడ్డ పేరు తొలగిపోయేలా రైతులకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నల్లబర్లి పొగాకుపై సీఎం చంద్రబాబు సమీక్షించారని అన్నారు. గత ఏడాది కంటే మూడు రెట్లు అధికంగా దిగుమతి వచ్చిందని చెప్పారు. రైతులు నల్లబర్లి పొగాకుని భవిష్యత్తులో వేయొద్దని కంపెనీలు కోరుతున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# త్వరలోనే బాలికా రక్షక టీం.. మంత్రి సీతక్క ప్రకటన

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్, జూన్ 5: మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మథన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన మేధో మథన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మథన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. తెలంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు. 1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క వెల్లడించారు.

### చెట్లు పెంచని వారికి

# గాలి పీల్చే హక్కు ఎక్కడిది

మొదటి పేజి తరువాయి



పంచాయతీ రాజ్, పట్టణాభివృద్ధి, కాలుష్య నియంత్రణ మండలి శాఖలు సమన్వయంతో ప్రతీ 15 రోజులకోసారి రీసైక్లింగ్ విధానంపై తనకు నివేదించాలని స్పష్టం చేశారు. రీసైక్లింగ్?పై 3 ప్రాంతాల్లో ఎగ్జిబిషన్?లు పెట్టటంతో పాటు మొబైల్ వాహనం ద్వారా కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.

**చెట్లు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది?: సీఎం చంద్రబాబు**

పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకోవాలని ఆదేశించారు. నాలుగు సంవత్సరాలలో మన రాష్ట్రంలో 37 శాతం గ్రీన్ కవర్ రావాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వానికి చెట్లు పెంచటం తెలియదు కానీ, నరకడం మాత్రం బాగా తెలుసని విమర్శించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్?లో వెళితే కింద రోడ్డుపై చెట్లు నరికేవారని గుర్తు చేశారు. చెట్లు నరికితే కొన్ని దేశాల్లో జైల్లో పెడతారన్నారు. చెట్లు నరికితే మనిషిని చంపినట్టే కొన్ని దేశాల్లో చట్టాలు ఉన్నాయని చెప్పారు. రాయలసీమ ప్రాంతంలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోందని, దీని పర్యావసానంగా ఇతర ప్రాంతాల్లో కూడా గ్రీన్ కవర్ పెరుగుతోందని వెల్లడించారు. చెల్లెమ్మలకు విత్తనాలు: రాఖీలు కట్టే చెల్లెమ్మలకు ఇకపై వారి అన్న నక్షత్రం పేరుకు తగ్గట్టుగా విత్తనాలు ఇస్తామని, ఈ ఏడాదిలోనే ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చూడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. నక్షత్రం చూసుకుని అన్నకు రాఖీ కడితే చెట్ల పెంపకానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో రూఫ్ టాప్ గార్డెన్ లేదా కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చేపలు, చికెన్, ఇళ్లలో నుంచి వచ్చే వేస్ట్?తో రీసైక్లింగ్?కు ఉపయోగిస్తామని తెలిపారు. నల్లమల అడవుల్లో విలువైన మూలికలు ఉన్నాయని, ఎర్రచందనంతో పాటు నల్లమల అడవులలో ఉన్న వనమూలికలనూ కాపాడుకోవాలని దిశానిర్దేశం చేశారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని, వచ్చే మూడేళ్లలో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు వస్తున్నాయని తెలిపారు. వచ్చే ఏడాది నాటికి పూర్తిగా ప్లాస్టిక్ నిషేధిస్తామని స్పష్టం చేశారు. మొత్తం 175 నియోజకవర్గాల్లో నగర వనాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రాజధాని అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రధాని నరేంద్ర మోదీ సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మియావకీ గార్డెన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మలేషియా, సింగపూర్, సౌత్ కొరియా, జపాన్, అమెరికాలో మియావకీ విధానాలపై దృష్టి సారించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రమాణం: వచ్చే ఏడాది ఇదే రోజు నాటికి కోటి మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్? తెలిపారు. వచ్చే ఏడాది నాటికి పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతుగా ఏదైనా సాధించి మాట్లాడతానని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్?, మంత్రులు నారాయణ, కందుల దుర్గేష్?లు ప్రమాణం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాఠశాల విద్యార్థిని ప్రమాణం చేయించింది. చెట్టులేని జీవితాన్ని ఊహించలేమని, ఒకప్పుడు ఇంటి చిరునామాకు చెట్లే ఆనవాళ్లుగా ఉండేవని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు కానీ, ప్రకృతిని ప్రేమించే వ్యక్తి మనకు సీఎంగా ఉన్నారని చెప్పారు. అడవిలో కార్చిచుల నివారణకు కృషి చేస్తానన్నారు. 50 శాతం పచ్చదనం లక్ష్యం కోసం చిత్తశుద్ధితో కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# సంపాదకీయం

## కన్నడపై కమల్ వ్యాఖ్యలు సబబేనా

సినీ నటుడు కమల్ హాసన్ ఇటీవల చెన్నైలో ఒక సినిమా వేడుకలో మాట్లాడుతూ కన్నడకు తమిళ భాష జన్మనిచ్చిందని చేసిన వ్యాఖ్య కన్నడనాట ఆగ్రహావేశాలు రేకెత్తించింది. ఈ వ్యాఖ్యలపై కర్ణాటకలోని పలు పోలీస్ స్టేషన్లలో కమల్‌పై కేసులు నమోదైనాయి. కన్నడ భాషకు 2,500 ఏళ్ల చరిత్ర ఉందనీ, తమిళభాష కన్నడానికి జన్మనివ్వటం ఏమిటని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మొదలు అంతా ఆగ్రహించారు. జూన్ 5న విడుదల కానున్న కమల్ హాసన్ తాజాచిత్రం 'థగ్ లైఫ్ 'ప్రదర్శనలకు కర్ణాటకలో ఆటంకం ఏర్పడింది. ఇందుకు స్పందనగా కమల్ మాట్లాడుతూ చరిత్రకారుల ద్వారా తాను తెలుసుకున్న చరిత్రనే ప్రేమతో చెప్పాను తప్ప తనకు వేరే ఉద్దేశమే లేదన్నారు. తన వ్యాఖ్యను ఉపసంహరించుకోవడంగానీ క్షమాపణలు చెప్పడం కానీ చేయబోనని, ఈ విషయాన్ని చరిత్రకారులు, భాషా శాస్త్రవేత్తలకు వదిలేద్దామనీ కమల్ అన్నారు.కమల్ వ్యాఖ్య బాగోగులేమిటో చూద్దాం. దక్షిణాది భాషలైన తమిళ, కన్నడ, తెలుగు, మలయాళ, తుళు, తొద మొదలైన భాషలను ద్రావిడ భాషా కుటుంబంగా వ్యవహరిస్తారు. అతి ప్రాచీనమైన ఈ ద్రావిడ భాషలలో ఏది అత్యంత ప్రాచీన భాష అనే విషయం పరిశీలించే ముందు అసలు ద్రావిడులు అంటే ఎవరు? వారు ఎక్కడి నుంచి వచ్చారు? అనేది చూడాలి. ద్రావిడులు ఆర్యులకన్నా ముందు అప్పటి భారతదేశంలో నివసించినవారు. వారు నవీన శిలాయుగంలో నెగ్రిటో, ప్రోటో ఆస్ట్రలాయిడ్ జాతుల తరువాత భారతదేశానికి వచ్చి స్థిరపడిన మెడిటరేనియన్ జాతివారని చరిత్ర పరిశోధకుల నిర్ధారణ. ఈ జాతివారు మధ్యధరా సముద్ర ప్రాతం నుంచి వాయవ్య భారతదేశం మీదుగా నాటి భారతదేశంలో ప్రవేశించారని కొందరు పరిశోధకులు భావించారు. ఇందుకు ఆధారంగా వారు నేటి పాకిస్థాన్‌లో ఉన్న బలూచిస్థాన్‌లోని బ్రాహుయిస్థాన్ ప్రజలు బ్రాహుయి (%దీత్రుష్త్రబఱ%) అనే ద్రావిడ భాషను మాట్లాడుతూ ఉండటాన్ని పేర్కొన్నారు. ద్రావిడ భాషలు మాట్లాడే మిగతా దక్షిణ భారతదేశం నుంచి 1500 కిలోమీటర్ల దూరాన ఉన్న ఈ ప్రజలు ద్రావిడ భాష అయినట్టి బ్రాహుయిని నేటికీ మాట్లాడుతూ ఉండటాన్ని బట్టి, సామాన్య శకపూర్వం (అంటే ) 3,000 సంవత్సరానికి పూర్వమే మధ్యధరా సముద్ర ప్రాంతంనుంచి వలస వస్తూ కొందరు ద్రావిడ జాతీయులు అక్కడ స్థిరపడి ఉంటారనే నిర్ధారణకు వచ్చారు. దక్షిణ ఆసియా భాషలపై విశేష పరిశోధనలు చేసిన ఎలీనా బషీర్, భద్రిరాజు కృష్ణమూర్తి వంటి వారి గ్రంథాలు ఈ అభిప్రాయాన్ని బలపరిచాయి. మధ్యధరా సముద్ర ప్రాంతం నుంచి ద్రావిడులు సముద్రమార్గాన దక్షిణ భారతదేశానికి వచ్చి స్థిరపడి, ఆ తరువాత క్రమంగా ఉత్తర భారతదేశానికి కూడా వ్యాపించి ఉంటారని ఇంకొందరి భావన. ఏది ఏమైనా ద్రావిడులంతా మౌలికంగా నవీన శిలాయుగంలో 3,000 ప్రాంతంలో మధ్యధరా సముద్రం, పశ్చిమ ఆసియాలోని ఇరాన్ ప్రాంతం నుంచి వలస వచ్చిన వ్యవసాయ సంస్కృతి నిర్మాతలనే విషయాన్ని దాదాపుగా చరిత్రకారులందరూ అంగీకరిస్తున్నారు. పశ్చిమాసియా ప్రాంతపు తవ్వకాలలో ప్రత్యేకించి క్రీటు దీవిలో లభించిన క్రీటన్ జ్యూస్ విగ్రహాలు ద్రావిడులు పూజించే పిళ్ళార్ (వినాయక) విగ్రహాలకు మూలరూపాలని పరిశోధకులు తేల్చారు. నేటి టర్కీలో అంతర్భాగమైన అనటోలియాలోని లికియా లోని దిర్మిల్ ప్రాంతాన్ని అనాదిగా లికియన్లు త్రిమిలి అని పిలుస్తారనీ, దానినే బాబిలోనియన్లు తర్మిలా అనీ, గ్రీకులు తర్మిలే అనీ పిలుస్తారనీ 'త్రిమిలి' శబ్దమే తమిళ, ద్రవిడ శబ్దాలకు మూలమని భాషావేత్తల నిర్ధారణ. ప్రతి భాష ఏదో ఒక చారిత్రక దశలో తప్పక ఏదో మరొక భాష నుంచి వేరై ఉంటుంది. ఏ భాషా వేరుగా పుట్టింది మాత్రం కాదనేది గమనార్హం. అసలు ద్రావిడ భాషలేవీ ఏర్పడక ముందుదైన ప్రాగ్ద్రావిడ భాష నుంచి ఈ ద్రావిడ భాషలన్నీ రూపొందాయని భాషావేత్తల అభిప్రాయం. అయితే ద్రావిడ భాషలన్నిట్లోకీ తమిళం అతి ప్రాచీనమైన భాష అనేదానికి ఎన్నో ఆధారాలున్నాయి. ఒక వాడుక భాషగా తమిళం సంస్కృతం కంటే కూడా ప్రాచీనమైనది. ఇక సాహిత్యాధారాల విషయం చూస్తే తమిళ సాహిత్యం మూడవ శతాబ్ది నుంచి లభిస్తూ ఉండగా సంస్కృత సాహిత్యం %దీజజు% రెండవ శతాబ్ది నుంచి మాత్రమే లభిస్తున్నది. తమిళం నేటికీ ప్రజల వాడుక భాషగా కొనసాగుతూ ఉండగా, సంస్కృతం సామాన్య శక పూర్వం ఆరవ శతాబ్దిలోనే ప్రజల వాడుక నుంచి తప్పుకుని, కేవలం పండిత భాషగా మిగిలిపోయింది. సామాన్య శకం 850లకు చెందిన 'కవిరాజమార్గ' అనే గ్రంథం కన్నడ భాషలో ఇప్పటికి లభిస్తున్న అతి ప్రాచీన సాహిత్యం. రాష్ట్రకూట పాలకుడైన మొదటి అమోఘవర్షుడు ఈ గ్రంథాన్ని తాను ఒక్కడే కానీ వేరొకరితో కలిసి గానీ రాసివుంటాడని పరిశోధకుల అభిప్రాయం. కన్నడ కవిత్వం, ఛందస్సు, వ్యాకరణం గురించి రాయబడిన అతి ప్రాచీన గ్రంథం ఇదే. 'కావ్యాదర్శమ్' అనే సంస్కృత గ్రంథానికి ఇది అనుకరణ అని పరిశీలకులు భావిస్తారు. ప్రాచీన కర్ణాటక చరిత్ర, నాటి ప్రజల భాషా సంస్కృతులు తెలుసుకోవాలంటే 'కవిరాజమార్గ' చదవాలి. జైన కవులు రాసిన కవితలే కన్నడ భాషలోని తొట్టతొలి కవితలు. పదవ శతాబ్దానికి చెందిన కన్నడ ఆదికవి పంప కన్నడ కవులలో ఆద్యుడు. ఆ జైన కవులు రాసిన రచనలన్నీ యథాతథంగా నేటికీ నిలిచివున్న కారణంగా అవి కన్నడ భాష ప్రాచీనతకు స్పష్టమైన ఆధారాలుగా ఉన్నాయి.

## కొరియా నేతకు పెను సవాళ్లు




ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై నియంతృత్వం ప్రతిష్ఠించటానికి ప్రయత్నించిన మితవాద పక్ష నాయకుడు, మాజీ అధ్యక్షుడు యూన్ సెక్%-%యోల్‌కు దక్షిణ కొరియా ప్రజానీకం తగిన బుద్ధి చెప్పారు. భవిష్యత్తులో ఏ నాయకుడూ నియంత పోకడలకు పోకుండా మంగళవారం జరిగిన ఎన్నికల్లో గట్టి గుణపాఠం నేర్పారు. ఇటీవలి దశాబ్దాల్లో కనీవినీ ఎరుగని భారీ మెజారిటీ కట్టబెట్టి మధ్యేవాద వామపక్షమైన డెమాక్రటిక్ పార్టీని అందలం ఎక్కించారు. ఆ పార్టీ అభ్యర్థి లీ జే మ్యూంగ్ బుధవారం అధ్యక్షుడిగా ప్రమాణం చేశాక చెప్పినట్టు దక్షిణ కొరియా ఆర్థికంగా గడ్డుస్థితిలో వుంది. ఇందుకు యోల్ అస్తవ్యస్త పాలన కారణం. దీన్ని కప్పిపుచ్చుకోవటానికే ఆయన నిరుడు డిసెంబర్‌లో ఒక చీకటిరాత్రిలో ఆత్యయిక స్థితిని ప్రకటించి, సైనిక పాలన విధించారు. తనకెదురులేకుండా చేసుకోవటానికి మ్యూంగ్‌పై ముందే దేశద్రోహంతోసహా రకరకాల ఆరోపణ లతో కేసులు రూపొందించారు. కానీ ఆ నిశిరాత్రి వేళే దేశమంతా రోడ్లపైకి రావటంతో ఆ ప్రయత్నం బెడిసికొట్టింది. రాత్రికి రాత్రి విధించిన సైనిక పాలనను తెల్లారుజామునకే తొలగించక తప్పలేదు. ఆ ప్రహసనానికి తెగించకపోతే యోల్ 2027 వరకూ అధికారం చలాయించేవారు. యోల్ తన చేష్టలకు చెప్పిన కారణాలు చిత్రమైనవి. పొరుగునున్న శత్రుదేశం ఉత్తరకొరియాకు చెందిన కమ్యూనిస్టు పాలకులతో విపక్షాలు కుమ్మక్కయి, దేశాన్ని అస్థిరపరచాలని చూస్తున్నాయన్నది ఆయన ఆరోపణ. అయితే ఆయన్ను, ఆ పార్టీనీ మెజారిటీ జనం నమ్మలేదు. కొత్త అధ్యక్షుడు మ్యూంగ్ ముందున్న సవాళ్లు తక్కువేమీ కాదు. అంతర్గతంగా దేశం కుడి, ఎడమలుగా చీలిపోవటం, ఆర్థికవ్యవస్థ కుంగుబాటులో ఉండటం, జనాభాలో యువత శాతమే తక్కువనుకుంటే వారికి కూడా ఉపాధి కల్పించే స్థితి లేకపోవటం వంటివి ఆయన దక్షతను పరీక్షించబోతున్నాయి. మరోపక్క అంతర్జాతీయంగా పరిస్థితులు తారుమారయ్యాయి. దక్షిణ కొరియాకు ఆది నుంచీ అన్నివిధాలా బాసటగా వున్న ఏకైక దేశం అమెరికా. కానీ మ్యూంగ్ ఆ మధ్య చెప్పినట్టు అక్కడ మొన్న జనవరిలో డోనాల్డ్ ట్రంప్ పీఠం ఎక్కాక అంతర్జాతీయంగా 'ఆటవిక పాలన' నడుస్తోంది. స్వపర భేదం లేకుండా అందరిపైనా సుంకాల భారం మోపేందుకు ఆయన తహతహ లాడుతున్నారు. తమ సైన్యం రక్షణ కోరుకునే దేశాలు అందుకు భారీయెత్తున డబ్బు చెల్లించాలంటున్నారు. దక్షిణ కొరియాలో అమెరికా సైన్యం గణనీయంగానే ఉంది. అంతమాత్రాన మ్యూంగ్ ఆ దేశానికి దాసోహం అనే స్థితి ఉండకపోవచ్చు. అలాగే గతాన్ని మరిచి జపాన్‌తో సాన్నిహిత్యం పాటించాలన్న అమెరికా సలహాను యోల్ శిరసా వహించిన మాదిరిగా మ్యూంగ్ అంగీకరించక పోవచ్చు. డెమాక్రటిక్ పార్టీ మొదటి నుంచీ జపాన్ తన తప్పులు అంగీకరించి వలసపాలనలో కొరియా వాసులపై సాగించిన దుష్కృత్యాలకు క్షమాపణ చెప్పాలని, అందుకు మూల్యం చెల్లించా లని డిమాండు చేస్తోంది. ఆర్థికవ్యవస్థ బాగుకు చైనా సహాయం స్వీకరించాలని మ్యూంగ్ అనుకుంటున్నా అమెరికాతో స్నేహానికి అది అవరోధం అవుతుంది. మితవాదులు మొదటి నుంచీ దీన్నే ప్రచారం చేస్తూ వచ్చారు. ప్రాంతీయ భద్రతలో భాగంగా అమెరికా, జపాన్‌లతో సాన్నిహిత్యం కొనసాగుతుందని డెమాక్రటిక్ పార్టీ ఆ మధ్య ప్రకటించింది. చైనా, ఉత్తర కొరియాలతో వచ్చిన విభేదాల పరిష్కారానికి కృషి చేస్తానని మ్యూంగ్ తాజాగా తెలిపారు. కానీ ఆచరణలో అదెంత వరకూ సాధ్యమన్నది చూడాల్సి ఉంది. మొత్తానికి గత అధ్యక్షులెవరికీ లేనంత బలం ఆయనకు సమకూడింది. చట్టసభలో సైతం ఆయన పార్టీదే పైచేయి. దీన్ని ఆయన ఎలా ఉపయోగిస్తారన్నదే అందరిలోనూ ఉన్న సంశయం. ఎందుకంటే ఇంతవరకూ కొత్త అధ్యక్షుడు రాగానే గత అధ్యక్షుడిపై రకరకాల ఆరోపణలతో కేసులు పెట్టడం రివాజుగా మారింది. అయితే దేశాన్ని నియంతృత్వంలోకి నెట్టాలని చూసి యోల్ తన గొయ్యి తానే తవ్వుకున్నారు. ఆయనకు గుదిబండగా మారటానికి ఆ కేసు ఒక్కటీ చాలు. 'యుద్ధంలో విజయం సాధించటం చాలా ముఖ్యమే. కానీ అసలు యుద్ధం లేకుండానే విజయం సాధించటం అంతకన్నా ఎన్నో రెట్లు కీలకమైనది' అని మ్యూంగ్ ఇటీవల ప్రకటించారు. చైనా, ఉత్తర కొరియాల విషయంలో దీన్ని ప్రయోగించే అవకాశం ఎటూ ఉంది. కానీ అంతర్గత వ్యవ హారాల్లో కూడా ఈ నీతి పాటిస్తారా? దేశంలో అందరూ ఆసక్తిగా ఎదురుచూసేది దాని గురించే! ఎందుకంటే గతంలో జాతీయవాదం పేరిట యోల్ విద్వేషాలు రెచ్చగొట్టారు. ఉత్తర కొరియాతో ఏదో ప్రమాదం ముంచుకొస్తున్నదన్న అభిప్రాయం కలగజేశారు. దానికితోడు ఫెమినిస్టులపై ఆయన ద్వేషం అవధులు దాటింది. దేశ ఆర్థికవ్యవస్థ పతనానికి కూడా వారే కారకులన్న స్థాయిలో యోల్ ప్రచారం చేశారు. అదెంతగా పనిచేసిందంటే ఆ విషయంలో ఏం మాట్లాడితే ఏమవుతుందోనన్న భయంతో డెమాక్రటిక్ పార్టీ మౌనం వహించింది. కానీ దేశంలో హింసాత్మక ఘటనల్లో అత్యధిక బాధితులు మహిళలు. లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యలు, వివక్ష ఏమేరకు తగ్గినా వారు సంతోషిస్తారు. యువతకు ఉపాధి, పడిపోయిన జననాల రేటును పట్టా లెక్కించటం కూడా పరిష్కరించాల్సిన సమస్యలే. ఇక పింఛన్లు తీసుకునేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. 80,000 కోట్ల డాలర్ల పింఛన్ నిధి క్రమేపీ ఆవిరవుతున్న దశలో ఉత్పాదకత పెంచి ఖజానా కళకళ లాడేలా చేయటం ఎలా అన్నది అంతుబట్టడం లేదు. ముందు సుస్థిరత సాధించి, ఈ సమస్యలపై దృష్టి సారిస్తే తప్ప మ్యూంగ్ తనకొచ్చిన జనాదరణను నిలబెట్టుకోవటం అంత సులభమేమీ కాదు!

## కాళేశ్వరంపై కక్ష.. రైతులకు శిక్ష

పునాదులు పడ్డ నాటి నుంచీ బీఆర్ఎస్ పార్టీ రాజకీయ ప్రత్యర్థులు, కేసీఆర్ వ్యతిరేకుల నుంచి కాళేశ్వరం విమర్శలు, ఆరోపణలను ఎదుర్కొంటున్నది. ఆ విమర్శలు, ఆరోపణలను చూస్తుంటే, ఈ ప్రాజెక్టును అపఖ్యాతి చేయడమే వారి ముఖ్య ఉద్దేశమని స్పష్టమవుతున్నది. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో నిర్మించిన, నిర్మిస్తున్న అనేక సాగునీటి ప్రాజెక్టుల్లో చాలా పొరపాట్లు జరిగాయి. ఈ పొరపాట్లు, తప్పులకు స్పష్టమైన ఆధారాలున్నాయి. అయినప్పటికీ కాళేశ్వరంపై జరిగినంతగా దుష్ప్రచారం మరే ఇతర ప్రాజెక్టు విషయంలో జరగలేదు. బీఆర్ఎస్ ప్రత్యర్థి పార్టీల వాదనలు దాదాపు ఒకేలా ఉండటం ఆసక్తికరం. సాధారణంగా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీలు ఇటువంటి పొరపాట్లను రాజకీయం చేయవు. ముఖ్యంగా, కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో. అందులోనూ, నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో ఆచితూచి స్పందిస్తాయి. ఇటువంటి బహుళార్థ సాధక ప్రాజెక్టు విషయంలో రాజకీయ ప్రత్యర్థి పార్టీలు ఎన్నికల్లో కూడబలుక్కొని ధైర్యంగా రాజకీయం చేయగలగడానికి ప్రధాన కారణం తెలంగాణ రైతు సమాజం ఒక బలమైన రాజకీయ శక్తిగా ఎదగకపోవడమే. తెలంగాణ రైతు సమాజం సాగునీటి వనరులపై ఇంకా సరైన అవగాహన పెంచుకోలేదు. దీనికి ఉదాహరణ పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు. తలాపున ఉన్న నీళ్లు దారిమళ్లిపోతున్నా కృష్ణా బేసిన్ రైతులు ఆయా రాజకీయ పార్టీలను నిలదీయడం లేదు. కావేరి నీటి విషయంలో గాని, నాగార్జునసాగర్ కుడి కాలువ జలాల విడుదల విషయంలో గాని ఆయా ప్రాంతాల్లోని రాజకీయ పార్టీలన్నీ రైతు ఎజెండా లక్ష్యంగా ఉద్యమిస్తాయి. కానీ, తెలంగాణలో మాత్రం కొన్ని రాజకీయ పార్టీలు ఈ జల దోపిడీని అడ్డుకోవడానికి ఉద్యమించడం అటుంచి, ఎన్నికల్లో చర్చించదగిన అంశంగా కూడా గుర్తించేందుకు నిరాకరిస్తున్నాయి. ఇక్కడ రెండు వైపులా పొరపాట్లు కనిపిస్తున్నాయి. ఒకటి, రైతులు సంఘటితమై గట్టిగా నిలదీస్తే రాజకీయ పార్టీల్లో చైతన్యం రావొచ్చు. అది జరగడం లేదు. రెండవది, రాజకీయ పార్టీలు ఈ జల దోపిడీని ఎన్నికల అస్త్రంగా మార్చుకొని రైతులను చైతన్యం చేయవచ్చు. కానీ, అసలు దీన్నొక ఎన్నికల అంశంగా కూడా ఎవరూ గుర్తించడం లేదు. తెలంగాణలోని కొన్ని రాజకీయ పార్టీల దౌర్భాగ్యం ఏమిటంటే.. అవి ఇంకా పక్క రాష్ట్ర ప్రయోజనాలే ఎజెండాగా ఉన్న రాజకీయ పార్టీల జెండా కిందే పనిచేస్తున్నాయి. కాళేశ్వరంపై అసంబద్ధ, నిరాధార ఆరోపణల ప్రచారం వల్ల ప్రధానంగా బలవుతున్నది తెలంగాణ రైతులే. తమ జీవనోపాధికి సాగునీటి కోసం కలలుగంటున్న తెలంగాణ అన్నదాతలే నష్టపోతున్నారు. సోషల్ మీడియా యుగంలో తప్పుదోవపట్టించే సమాచారం సత్యం కంటే వేగంగా వ్యాపిస్తుంది. సోషల్ మీడియాలో కుట్రపూరిత ప్రయోజనాలకు అనుగుణంగా కథనాలు రూపొందుతాయి. కాళేశ్వరంపై ఇలాంటి తప్పుడు కథనాలు ఎన్నో ప్రచారమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వ సంస్థల నివేదికల ఆధారంగా తెలంగాణ రైతాంగం ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వాస్తవాలను విశ్లేషించే ప్రయత్నమే ఈ వ్యాసం.

కాళేశ్వరం ప్రాజెక్టు 2019 జూన్‌లో ప్రారంభమైంది.

ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. తెలంగాణను దాటి కిందికి పరిగెత్తుతున్న గోదావరి నదీ ప్రవాహాన్ని ఎత్తిపోసి, చారిత్రకంగా కరువుపడిన వ్యవసాయ భూములను సేద్యానికి అనుకూలంగా మార్చే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. ఈ ప్రాజెక్టు 1,832 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. 203 కిలోమీటర్ల మేర వాగులు, భారీ జలాశయాలు, కాలువలు, పంప్ హౌస్‌లు ఇందులో భాగం. సముద్ర మట్టం నుంచి 100 మీటర్ల ఎత్తున ఉన్న



మేడిగడ్డ నుంచి 618 మీటర్ల ఎత్తున ఉన్న కొండపోచమ్మ సాగర్‌కు (15 టీఎంసీలు) కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని లిఫ్ట్ చేస్తుంది. దారిలో మధ్యమానేరు (25 టీఎంసీలు), అన్నపూర్ణ (3.5 టీఎంసీలు), రంగనాయకసాగర్ (3 టీఎంసీలు), మల్లన్నసాగర్ (50 టీఎంసీలు) లాంటి జలాశయాలను కాళేశ్వరం నింపుతుంది. రాష్ట్రంలోని 20 జిల్లాల పరిధిలో ఉన్న సుమారు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ఈ ప్రాజెక్టును నిర్మించారు. 18 లక్షల కొత్త ఆయకట్టుకు సాగునీటిని అందించడమే కాకుండా, 27 లక్షల ఎకరాల ప్రస్తుత ఆయకట్టు స్థిరీకరణ కాళేశ్వరం లక్ష్యం. పరోక్షంగా, 2023 వరకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా శ్రీరాంసాగర్, నిజాంసాగర్, పలు చెక్‌డ్యామ్‌ల కింద సుమారు 20 లక్షల ఎకరాలను సేద్యానికి అనుకూలంగా మార్చారు. కాళేశ్వరం సాధారణ సాగునీటి ప్రాజెక్టు కాదు. వాస్తవానికి భారతదేశంలో ఎక్కడా, ఎటువంటి ప్రాజెక్టులతో పోల్చలేనటువంటి అసాధారణమైన ఇంజినీరింగ్ నమూనా దీని సొంతం. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రైతుల దీర్ఘకాలిక నీటి సమస్యలను పరిష్కరించటమే కాక వివక్ష, నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా

నిలబడిన గొప్ప కట్టడం కాళేశ్వరం.


ప్రత్యేక సమస్యలకు మూస పద్ధతిలో పరిష్కారం కనుగొనలేం. కాళేశ్వరం ప్రాజెక్టు ఈ భావాన్ని అద్భుతంగా ఆచరణలోకి పెట్టింది. తెలంగాణ సోయిలేని కొందరు ఇంజినీర్లు, రాజకీయ నాయకులు సూచించినట్టుగా గోదావరి-ప్రాణహిత సంగమంలో భారీ డ్యామ్‌ను నిర్మించడానికి పూనుకుంటే ఇంకో మూడు దశాబ్దాలైనా ఆ ప్రాజెక్టు పూర్తికాకపోయేది. ఎందుకంటే, అలాంటి డిజైన్ వల్ల అంతర్రాష్ట్ర జలవివాదాలు, పర్యావరణ, ముంపు సమస్యలు ఏర్పడే అవకాశం ఉండేది. అలా కాకుండా కొత్త దారిలో నడిచిన కాళేశ్వరం వినూత్న పరిష్కారాన్ని అందించింది. గోదావరిపై నిర్మించిన వరుస బ్యారేజీలకు నీళ్లను లిఫ్ట్ చేయడం వల్ల నదినే జలాశయంగా ఉపయోగించుకునే వెసులుబాటు లభించింది. తద్వారా ఇది ఇంజినీరింగ్ అద్భుతంగా నిలిచింది. పరీవాహక ప్రాంతంలో పునరావాస సమస్యలు లేకుండా గోదావరి నదిని పునరుజ్జీవింపజేసే విధంగా 38 టీఎంసీల నీటిని నిల్వ చేసేలా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు తోడ్పడ్డాయి. ఈ విభిన్న ఆలోచనా విధానం ప్రధాన సవాళ్లను అధిగమించడమే కాక, అతి తక్కువ కాలంలో ఎగువ జిల్లాలకు నీటిని అందించింది. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రభాగాన నిలిచింది. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి చూపే ప్రయత్నంలో విమర్శకులు కాగ్ నివేదికను ఉటంకిస్తూ 2022 మార్చి నాటికి 40,888 ఎకరాలు మాత్రమే సాగులోకి వచ్చినట్టు ప్రచారం చేస్తున్నారు. కానీ, వారి వాదనను 2022 మార్చి నాటికి వరి సాగు డేటాతో పోల్చి చూస్తే వాస్తవాలు తెలుస్తాయి. 2023 జనవరి 15న ఓ ఆంగ్ల పత్రికలో ప్రచురితమైన (గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌పై నిందలను ప్రచారం చేసింది ఈ పత్రిక. ఆ ప్రచారాన్నే ఇప్పటికీ కొనసాగిస్తున్నది) కథనం ప్రకారం.. 2022-23 రబీ సీజన్‌కు సంబంధించి 2023 జనవరి 11 నాటికి 17,98,466 ఎకరాల్లో వరి సాగైంది. ఇది ఆ కాలానికి అంచనా వేసిన సాగు విస్తీర్ణం (8,29,279 ఎకరాలు) కంటే రెండు రెట్లు అధికం కాగా, 2021-22లో అదే సమయంలో సాగు విస్తీర్ణం (3,85,106 ఎకరాలు) కంటే నాలుగు రెట్లు ఎక్కువ. 2018-19 నుంచి 2023-24 మధ్యకాలంలో వరి కొనుగోళ్లు సుమారు 55 శాతం పెరిగాయి. అంటే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి లభ్యత పెరిగి, తద్వారా ధాన్యం ఉత్పత్తి పెరిగినట్టు ఈ డేటా సూచిస్తున్నది. అందువల్ల విమర్శకుల ఆరోపణలు రైతాంగాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని చెప్పక తప్పదు. అంతేకాదు, విమర్శకులకు డేటాపై సరైన అవగాహన లేదని వారి ఆరోపణలు తెలియజేస్తున్నాయి.పంట దిగుబడులే కాకుండా, భూగర్భ జల స్థాయిలను మెరుగుపరిచి పర్యావరణ సమతుల్యతకు కూడా కాళేశ్వరం దోహదపడింది. జలాశయాలను నింపడం ద్వారా భూగర్భ జల నిల్వలు సగటున 4 మీటర్ల కంటే ఎక్కువ పెరిగాయి. దీని వల్ల బోర్లు, బావుల ఆధారిత సాగు విస్తృతంగా పెరిగింది. సాగునీటిని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రైతు ఆత్మహత్యలను తగ్గించేందుకు కాళేశ్వరం కృషి చేసింది. ఫలితంగా వ్యవసాయ స్థిరత్వానికి దేశంలో ఒక ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. భారతదేశపు 'రైస్ బౌల్'గా, స్థిరమైన అభివృద్ధికి దిక్సూచిగా తెలంగాణను ప్రపంచానికి కాళేశ్వరం పరిచయం చేసింది. కాళేశ్వరంప్రాజెక్టు ప్రయోజనాల లోతును అర్థం చేసుకోవడానికి ఈ చర్చను చారిత్రక నేపథ్యంతో చూడడం అవసరం. చారిత్రకంగా 1956 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేసింది. గోదావరి జలాలను తెలంగాణ కోసం వినియోగించలేదు. గోదావరి బేసిన్‌లో 75 శాతం విశ్వసనీయతతో 4,158 టీఎంసీల నీటి వార్షిక ఉత్పత్తి అంచనా వేయబడింది. ఈ నీటిని ఉత్తర తెలంగాణలోని కరువు జిల్లాలకు మళ్లించవచ్చు. కానీ, అప్పటి ప్రభుత్వాలు అలా చేయలేదు. 1963లో నిజామాబాద్‌లో గోదావరి మీద నిర్మించిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు తెలంగాణ సాగుకు ఉపయోగపడాల్సింది. కానీ, నిధుల కొరత, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆలస్యమై ప్రాజెక్టు మరుగునపడ్డది. కర్ణాటక, మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతాల్లో నిర్మించిన ప్రాజెక్టుల కారణంగా, పూర్తికాని కాలువల వల్ల ఈ ప్రాజెక్టు ఆయకట్టు ఉనికిలో లేకుండాపోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కోస్తాంధ్ర సాగునీటికి ప్రాధాన్యతనివ్వగా, గోదావరి నీటిని తెలంగాణ కోసం అస్సలు వినియోగించలేదు. అంతర్రాష్ట్ర ఒప్పందాలు, ప్రాజెక్టు ఖర్చులు, భౌగోళిక సమస్యలు గోదావరి జలాల వినియోగాన్ని సంక్లిష్టం చేశాయి. కాళేశ్వరం నీళ్లు తెలంగాణలోని అత్యంత ఎత్తయిన ప్రాంతాలకు చేరుకున్నాయి. అక్కడి నుంచి గురుత్వాకర్షణ శక్తి ద్వారా అత్యంత ఎత్తయిన ప్రాంతాల్లోని బీడు భూములను సస్యశ్యామలం

## పర్యావరణానికీ యుద్ధ గాయాలు!

నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం. మానవాళి ఇప్పుడు సైనిక సంఘర్షణలు, వాతావరణ ప్రకోపాల మధ్య నలిగిపోతోంది. ఒకపక్క అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుంటే, మరోపక్క యుద్ధాలతో ప్రపంచానికి ప్రాదేశికంగా, రాజకీయంగా సవాళ్లు ఎదురవుతున్నాయి. ధనిక దేశాల విపరీత ధోరణుల వల్ల సైనిక ఉద్గారాలు పెరిగి వాతావరణ మార్పులు మరింత వేగవంతమవుతున్నాయి. నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం. మానవాళి ఇప్పుడు సైనిక సంఘర్షణలు, వాతావరణ ప్రకోపాల మధ్య నలిగిపోతోంది. ఒకపక్క అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుంటే, మరోపక్క యుద్ధాలతో ప్రపంచానికి ప్రాదేశికంగా, రాజకీయంగా సవాళ్లు ఎదురవుతున్నాయి. ధనిక దేశాల విపరీత ధోరణుల వల్ల సైనిక ఉద్గారాలు పెరిగి వాతావరణ మార్పులు మరింత వేగవంతమవుతున్నాయి. ఇప్పటికైనా దేశాలన్నీ యుద్ధ కాలుష్య కట్టడికి గట్టి పూనిక వహించాలి. నిరుడు ప్రపంచ దేశాల మొత్తం రక్షణ వ్యయం సుమారు 2.72లక్షల కోట్ల డాలర్లకు చేరింది. 1988 తరవాత 2024లోనే ప్రపంచ దేశాలు రక్షణపై రికార్డు స్థాయిలో నిధులు వెచ్చించాయని స్టాక్ హోమ్‌లోని అంతర్జాతీయ శాంతి పరిశోధన సంస్థ(సిప్రీ) ఆందోళన వ్యక్తంచేసింది. సాయుధ దళాలపై చేతికి ఎముక లేనట్లు ఖర్చుచేస్తున్న ధనిక దేశాలకు- పారిస్ తీర్మానం మేరకు వాతావరణ మార్పులను ఎదుర్కోవడం కోసం వర్ధమాన దేశాలకు పదివేల కోట్ల డాలర్లు విదల్చడానికి మాత్రం చేతులు రావడం లేదు. యుద్ధాలు, సైనిక దళాల కారణంగా పెద్దయెత్తున కర్బన ఉద్గారాలు వాతావరణంలోకి విడుదల అవుతున్నాయి.

ప్రమాదంలో భూగోళ భవిష్యత్తు

అమెరికా రక్షణ వ్యయం నిరుడు 99,700 కోట్ల డాలర్లు. చైనా అందుకు 31,400 కోట్ల డాలర్లు, రష్యా 14,900 కోట్ల డాలర్ల



చొప్పున వెచ్చించాయి. మొత్తం ప్రపంచ రక్షణ వ్యయంలో ఈ మూడు దేశాల వాటాయే 60శాతం! రష్యాతో పోరాడుతున్న ఉక్రెయిన్ తన జీడీపీలో 34శాతాన్ని రక్షణకే వెచ్చిస్తోంది. మయన్మార్ వంటి పేద దేశం కూడా తన బడ్జెట్‌లో 29శాతాన్ని రక్షణ కోసం కేటాయించింది. మానవాళిని కాపాడటానికి వాతావరణ మార్పులను అడ్డుకోవాల్సింది పోయి జనహననం కోసం రక్షణపై భారీ వ్యయం చేయడం కేవలం ఆర్థిక సమస్యే కాదు- అది నైతిక, ప్రాణాంతక సమస్య కూడా! ఆయుధోత్పత్తి వల్ల ఎంతమేరకు కర్బన ఉద్గారాలు వెలువడుతున్నాయనే దానిపై వాతావరణ మార్పులపై అంతర్ ప్రభుత్వ సంఘానికీ(ఐపీసీసీకీ) స్పష్టత లేదు. సైనికపరమైన ఉద్గారాలను కూడా అంతర్జాతీయ వాతావరణ మార్పుల మదింపులో చేర్చాలని ఐక్యరాజ్యసమితి, ఐపీసీసీలపై ఒత్తిడి పెరుగుతోంది. సైనిక విస్తరణ వాదానికీ, వాతావరణ మార్పులకూ మధ్యనున్న లంకె కాకతాళీయమైనదేమీ కాదు. అది ఉద్దేశపూర్వకంగా సాగుతున్న అపవిత్ర, విచ్ఛిన్నకర బంధం. ధనిక దేశాలు వర్ధమాన ప్రపంచంలో తగాదాలు పెట్టి, ఆయుధాలు అమ్ముకుంటాయి. ఇల్లు తగలబడుతుంటే చలి కాచుకున్నట్లు యుద్ధాలను రాజేసి సొమ్ము చేసుకుంటాయి. ఇండో-పసిఫిక్‌లో, గాజాలో సాయుధ సంఘర్షణల వెనకా, ఆర్మీనియా-అజర్ బైజాన్ ఘర్షణ నుంచి ఇటీవలి భారత్-పాక్ సంఘర్షణ దాకా ఈ చేదు నిజమే ప్రదర్శితమైంది. దిల్లీ, ఇస్లామాబాద్‌ల మధ్య ఉద్రిక్తతలు ఉన్నాయని తెలిసీ, పాకిస్థాన్‌కు ఎఫ్-16 ఫైటర్ విమానాలను అమ్మడం అమెరికా కుటిల బుద్ధికి నిదర్శనం. సంపన్న పారిశ్రామిక దేశాలు ఇలా కుట్రలు చేయడం, పుల్లలు పెట్టడం యావత్ భూగోళ భవిష్యత్తునే ప్రమాదంలోకి నెడుతోంది.

సంఘర్షణల్లో లాభాల వేట

మానవ చర్యల మూలంగా వెలువడుతున్న ఉద్గారాల్లో 5.5శాతానికి సైనిక కార్యకలాపాలే కారణం. ఇది పౌర విమానయాన రంగం వెలువరించే ఉద్గారాలకన్నా, జపాన్ ఏడాదికాలంలో విరజిమ్మే కాలుష్యంకన్నా ఎక్కువ. 2022లో ప్రపంచ దేశాల సైన్యాలు 1,221 మిలియన్ మెట్రిక్ టన్నులకు(ఎంఎంటీలకు) సమానమైన కార్బన్ డైఆక్సైడ్‌ను వెదజల్లాయి. 2028కల్లా ఇది 1,822 ఎంఎంటీలకు చేరనుంది. 2023లో ఒక్క గాజా యుద్ధం వల్లే వాతావరణంలోకి 2.81లక్షల టన్నుల కార్బన్ డైఆక్సైడ్ విడుదలైంది. అయినాసరే, అంతర్జాతీయ వాతావరణ మార్పుల నివేదికలో సైనిక ఉద్గారాలను నమోదు చేయలేదు. ఈ ఉద్గారాలకు ప్రధాన రాజ్యాలతోపాటు ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థలూ .

# శ్రీసిటీలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

## వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం.



ఆత్మకూర్. : రైతులు శాస్త్రీయ సలహాలు పాటించాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర్లు, కె.వి.కె శాస్త్రవేత్తలు కృష్ణమూర్తి మరియు ఆదినారాయణ సూచించారు. మండలంలోని నల్ల కాలువ, బాపనంతపురం మరియు పిన్నాపురం గ్రామాలలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ,భారత వ్యవసాయ పరిశోధన మండలి సంయుక్త ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం యాగంటి పల్లె ద్వారా వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు . వారు మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ సలహాలు పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. మొక్కజొన్న, కంది, వరి , మినుము పంటలలో సస్యరక్షణ చర్యలు విత్తన శుద్ధి, తెగుళ్ల ,పురుగుమందుల యాజమాన్యం పద్ధతులపై అవగాహన కల్పించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ఆత్మకూరు బి ఆంజనేయ మరియు మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు విచక్షణ రహితంగా ఎరువులు మరియు పురుగుమందులు వాడ రాదని భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వేసుకోవాలని సూచించారు .రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి నాణ్యమైన ఉత్పత్తులను పొందాలని తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు .పట్టుశ్రమ శాఖ అధికారిని అరుణ మాట్లాడుతూ రైతులు పట్టు పరిశ్రమ యొక్క లాభాలను రైతులకి వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సహాయకులు ఆత్మకూరు బి ఆంజనేయ ,మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, నల్ల కాలువ గ్రామ సర్పంచ్ వెంకటరమణ, వెంకటాపురం సర్పంచ్ గంగాదేవి ,బాపనంతపురం సర్పంచి దర్గయ్య , ఏఈఓ లతమ్మ, రాజశేఖర్, రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనం కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి.

### ఏఐటీయూసీ డిమాండ్.



వరదయ్యపాలెం : మండలం లోని పాఠశాల మధ్యాహ్న భోజనం కార్మికుల సమావేశం ముని రాజమ్మ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఏఐటీయూసీ సత్యవేడు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు అంబకం చిన్నిరాజు మాట్లాడుతూ మండలంలో ఉన్న మధ్యాహ్న భోజనం కార్మికులకు జీతాలు ఇచ్చి ఐదు నెలలు గడుస్తుందని వెంటనే పెండింగ్ జీతాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26000 జీతం పెంచాలని ప్రతినెల జీతము మరియు వంట సరుకులు బిల్లులు వ్వాలని ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటగది ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజనం కార్మికులు 30 సంవత్సరములుగా వంట పని చేస్తున్న 3000 రూపాయలు మాత్రమే వేతనం ఇవ్వడం జరుగుతా ఉందని మార్కెట్లో ఉప్పు నూనె ధరలు విపరీతంగా పెరుగుతున్న దానికనిగుణంగా బిల్లులు పెంచకపోవడం చాలా దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. స్కీం వర్కర్ల పేరుతో అంగన్వాడీ టీచర్లు. ఆశ వర్కర్లు గ్రీన్ అంబాసిడర్ పంచాయతీ వర్కర్లు తదితర పేర్లతో ప్రభుత్వం వారి వద్ద గుడ్డు చాకిరి చేయించుకుంటున్న వారికి అవసరమైన జీతభత్యాలు ఇవ్వడంలో ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదని అసలు వారిని మనుషుల కింద లెక్క చేయడం లేదని ఇది ఒక దుర్మార్గమైన వ్యవహారం అని దేశ అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రతి ఒక్కరికి 26000 తక్కువ లేకుండా వేతనం ఇవ్వాలని తీర్పు చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా పెడచెవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు స్కీం వర్కర్లు తమ విధి నిర్వహణలో వారికి చెప్పిన పని చేయడం తోటి వారి హక్కుల కోసం కనీస వేతనం. పిఎఫ్. ఈఎస్ఐ. గ్రాడ్యుయేట్ తో రిటైర్మెంట్ బెనిఫిట్స్. ఉద్యోగ భద్రత కోసం పెద్ద ఎత్తున పోరాట ఆందోళన కార్యక్రమాలు నిర్వహించవలసిన అవసరం ఉందని అందుకు ఏఐటీయూసీ ఎప్పుడు కార్మికులకు అండగా ఉంటుందని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. అన్ని రంగాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్ల పై డిమాండ్లను పరిష్కారం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని ఆయన చిన్ని రాజ్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ముని రాజమ్మ జ్ఞానమ్మ లలిత తదితరులు పాల్గొన్నారు

## అమలాపురం గ్రామంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం .

### (టిడిపి మండల అధ్యక్షులు రొడ్డ రవీంద్రబాబు ఆధ్వర్యంలో.)



నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం అమలాపురం గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మండల సమితి ఆఫీసర్స్ డి.ఎల్ .డి. ఓ. సూర్యనారాయణ. ఎం.పి.డీ .ఓ. సయ్యద్ ఉమర్ .మరియు టిడిపి మండల అధ్యక్షు లు రొడ్డ రవీంద్రబాబు పంచాయతీ సెక్రటరీ రాజు .ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అమలాపురం లో గ్రామపంచాయతీ ఆవరణములో. ఎంపీపీ స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు రొడ్డ రవీంద్రబాబు మాట్లాడుతూ పర్యావరణం. పచ్చంగా ఉంటే మానవ మనుగడ సాగుతుందని అన్నారు గ్రామంలో ప్రతి ఇంటి ఆవరణములోనూ మొక్కలు నాటవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి. విద్యా కమిటీ చైర్మన్ మల్లయ్య. వైస్ చైర్మన్ భాష పోగురాజు. అంగన్వాడీ టీచర్ ఎం కళావతి. ఆశా వర్కర్ లక్ష్మీదేవి. కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత

### ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటాలి.

### వరదయ్యపాలెం మండల కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటిన తహశీల్దార్,ఎంపీడీఓ



వరదయ్య పాలెం : వరదయ్య పాలెం పర్యావరణ పరిరక్షణ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపును ప్రతి ఒక్కరూ అంది పుచ్చుకోవాలని తహశీల్దార్ సుధీర్ అన్నారు ఈ సందర్భంగా మొక్కనాటి,పర్యావరణ ప్రతిజ్ఞ చేయించిన ఎంపీడీఓ ప్రసాద్ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యతగా భావించి, ప్రతి వ్యక్తీ కనీసం ఒక్క మొక్కనైనా నాటాలని తహశీల్దార్ సుధీర్ పిలుపునిచ్చారు. వరదయ్యపాలెం మండల కార్యాలయం ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుధీర్, ఎంపీడీఓ ప్రసాద్ పాల్గొని మొక్కలు నాటారు. తహశీల్దార్ సుధీర్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పిలుపుని ప్రతి ఒక్కరూ ఆదరించి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రసాద్ పర్యావరణ ప్రతిజ్ఞ చేయిస్తూ ప్రజలను అధిక సంఖ్యలో మొక్కలు నాటి, వాటిని సంరక్షించే దిశగా ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డివిజనల్ విజిలెన్స్‌మానెటరింగ్ కమిటీ మెంబెర్ గుత్తి త్యాగరాజు,సీనియర్ అసిస్టెంట్ హరి కుమార్,డిప్యూటీ ఎంపీడీఓ చిరంజీవి,ఎంసిఓ మంజు భార్గవి,జూనియర్ అసిస్టెంట్ మాధవి,పలువురు పంచాయతీ కార్యదర్శులు,ఎంపీడీఓ సిబ్బంది లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న అధికారులు, సిబ్బంది కూడా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై తమ కర్తవ్యాన్ని నిర్వర్తించారు.

## శ్రీసిటీలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### - 6వ విడత మియావాకి మొక్కల పెంపకానికి శ్రీకారం

### - మొండెలెజ్, బెర్జిన్ పైప్స్ పరిశ్రమల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు



శ్రీసిటీ, : పర్యావరణ హిత ప్రమాణాలతో సుస్థిర అభివృద్ధి దిశగా పయనిస్తున్న శ్రీసిటీలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తిరుపతి జోనల్ కార్యాలయం సీనియర్ పర్యావరణ ఇంజనీర్ ఎస్ఎస్ మురళి ముఖ్యఅతిథిగా విచ్చేసి, స్థానిక ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో తలపెట్టిన 'మియావాకి' మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు తగు కార్యాచరణ రూపొందించేందుకు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీసిటీ చేపట్టిన హరితహిత చర్యలను అభినందిస్తూ, శ్రీసిటీ పరిశ్రమలు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు దీనికి సహకరించాలని కోరారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీ, సాంకేతిక విభాగం రూపొందించిన పర్యావరణ సందేశాన్ని అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో.. పర్యావరణ వ్యవస్థ ఆవశ్యకతను ప్రస్తావించారు. 'రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్' (3 ఆర్) విధానం పర్యావరణ పరిరక్షణకు ఎంతో అనువైనదన్న ఆయన, శ్రీసిటీలో సుస్థిరత, కాలుష్య నివారణ, వ్యర్థ పదార్థాల నిర్వహణకు పై విధానాన్నే అమలు చేస్తున్నట్లు తెలిపారు. అడవులు తరహా పచ్చదనాన్ని పెంపొందించే 'మియావాకి' ప్లాంటేషన్ కు పెద్దపీట వేస్తున్నామన్నారు. వివిధ హరిత కార్యక్రమాలపై దృష్టి సారించడంతో పాటు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు 'గ్రీన్ %ండ% క్లీన్' ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శ్రీసిటీని పర్యావరణ హిత నగరంగా తీర్చిదిద్దే ప్రక్రియలో పరిశ్రమ వర్గాలు, పరిసర ప్రాంతాల ప్రజలు చురుగ్గా భాగస్వామ్యులు కావాలని కోరారు. శ్రీసిటీ ఉద్యానవన విభాగ అధికారి మధుసూదనరెడ్డి మాట్లాడుతూ శ్రీసిటీలో ఇప్పటివరకు 10 లక్షలకు పైగా మొక్కల పెంపకం చేపట్టామన్నారు. నిరంతర ప్రక్రియగా మొక్కల నాటే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పలు ప్రయోజనాలు కలిగిన 'మియావాకి' ప్లాంటేషన్ కు పెద్దపీట వేస్తూ, ఇందులో 40 రకాల స్థానిక జాతులకు చెందిన లక్ష మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. శ్రీసిటీలోని వివిధ ప్రాంతాలలో ఇప్పటివరకు 5 విడతల్లో 92 వేల మొక్కలు నాటామన్న ఆయన, నేడు 6వ విడతగా 8 వేల మొక్కలు నాటడం ద్వారా మిలియన్ మైలు రాయిని చేరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసిబి పర్యావరణ ఇంజనీర్ సుధీర్, శ్రీసిటీ పర్యావరణ ఇంజనీర్ డాక్టర్ వెంకట్, సత్యవేడు అటవీశాఖ సిబ్బంది, శ్రీసిటీ మరియు నోవా ఎయిర్, బాంబే కోటింగ్, సుంద్రం ఫాస్టనెర్స్, పానాసోనిక్ (తడ) తదితర పరిశ్రమల ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే శ్రీసిటీలోని పలు పరిశ్రమల ఆవరణలో ఆయా కంపెనీల సిబ్బంది మొక్కలు నాటి పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకున్నారు.



### సోలార్ ప్లాంట్ల ఏర్పాటు

శ్రీసిటీ పర్యావరణ హిత చర్యలకు మరింత ఊతమిస్తూ శ్రీసిటీలోని మొండెలెజ్, బెర్జిన్ పైప్స్ పరిశ్రమలు తమ ఉత్పత్తి కేంద్రాల్లో గురువారం నూతనంగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేశాయి. మొండెలెజ్ స్థాపించిన 6.2 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్ ప్రస్తుతం శ్రీసిటీలో పరిశ్రమలకు సంబంధించి అతి పెద్దది కాగా, బెర్జిన్ పైప్స్ సంస్థ రెండవ దశ విస్తరణలో భాగంగా 350 కిలోవాట్ల ప్లాంట్ ను ఏర్పాటు చేసింది. పై రెండు కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డితో కలసి, మొండెలెజ్ లో ఆ సంస్థ సప్లై చైన్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్ వేనేపల్లి, బెర్జిన్ సోలార్ యూనిట్‌ను హిల్ స్మిత్ హోల్డింగ్స్ సీఈఓ రట్జర్ ఆల్బర్ట్ లాంఛనంగా ప్రారంభించారు. శ్రీసిటీలో పలు పరిశ్రమలు సౌరశక్తికి ప్రాధాన్యత ఇస్తుండగా, ప్రస్తుతం 31 పరిశ్రమలు రూఫ్‌టాప్ మరియు గ్రౌండ్-మౌంటెడ్ సిస్టమ్‌ల ద్వారా సౌరశక్తిని ఉపయోగించుకుంటున్నాయి. మొత్తం 46 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సౌరశక్తి ఉత్పత్తి చేస్తోంది. ఇది రాష్ట్ర గ్రిడ్ నుండి వినియోగించే మొత్తం విద్యుత్తులో 25% కవర్ చేస్తుంది.

## ఈ. ఎల్ల గౌడ్ మరియు డి రహీం భాష లను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి.





ఆత్మకూరు : కర్నూలు పట్టణం లోని రేణుక, అమిలియో హాస్పిటల్స్ నందు గత ఆదివారం నంది కొట్కూరు హైవే లో ఆక్సిడెంట్ గురి అయిన వెలుగోడు మండలం అబ్దుల్లాపూరం గ్రామ వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు ఎల్లా గౌడ్ మరియు .రహీం భాష లను శ్రీశైలం నియోజక వర్గం మాజీ శాసన సభ్యులు శ్రీ . శిల్పా చక్రపాణి రెడ్డి పరామర్శించారు....ఆయన వెంట రేగడ గూడూరు అంబాల ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్లాపూరం వంగాల నాగేశ్వర రెడ్డి , వంగాల వెంకట రామి రెడ్డి , అంబాల ప్రభాకర్ రెడ్డి ,మద్దెల రాఘవేంద్ర రెడ్డి , ఫకూర్ భాష ఉన్నారు.

## కుటమి ప్రభుత్వం చేతిలో ఎస్సీ ఎస్టీలు బలీ



జమ్మలమడుగు టౌన్ :రాజీవ్ నగర్ కాలనీ గుడుమచెరువు గ్రామం ఎరుకుల సామాజిక వర్గం చెందిన కండ్లి చిన్న రాయుడు వయస్సు 25 సంవత్సరాలు అతని సతీమణి కండ్లి నాగ శేషమ్మ భార్య ప్రెగ్నెంట్ ఇద్దరు పిల్లలు సంతానం ఉన్నారు మద్యం వత్తులు కొంతమంది అదే గ్రామానికి చెందిన వ్యక్తులు గొడవపడి తలకు గాయమై తీవ్రమైన రక్త కారిపోవడం తో చనిపోయాడు. 03 తేదీ జూన్ నెల జమ్మలమడుగులో ప్రమాదం జరిగితే 04 తేదీ దినమున కర్నూలు జిల్లాలో హాస్పిటల్ లో చనిపోవడం జరిగింది ఇంతవరకు జమ్మలమడుగు పోలీసులు జమ్మలమడుగు మండల ఎమ్మార్వో శవానికి పంచనామ చేసి పోస్టుమార్టం రిపోర్టు జరగలేదు జమ్మలమడుగు పోలీస్ స్టేషన్ సిఐ లింగప్ప ని అడిగితే పోలీస్ స్టేషన్కు వచ్చి కంప్లైంట్ చేయమని చెప్పారు. రాత్రికి రాత్రి రెండు గంటల ప్రాంతంలో జమ్మలమడుగు పోలీస్ స్టేషన్ వచ్చి ఉదయం కంప్లైంట్ ఇవ్వడం జరిగింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ రాజకీయ నాయకులకి వత్తాసు పలుకుతూ కోవట్లుగా పనిచేస్తున్న నేటి పోలీసు వ్యవస్థ మరియు పేద ప్రజలకు న్యాయం జరగడం లేదు చనిపోతే కూడా ఎస్టి ఎరకల సామాజిక వర్గానికి చెందిన చిన్న రాయుడు మృతుల భార్య శవాన్ని అప్పగించండని జరగలేదు జమ్మలమడుగు టౌన్ డిఎస్పి వెంకట్రావు ని ఆశ్రయించడం జరిగింది. ఫ్యాక్షన్ జిల్లాలో ఉన్న కడప జిల్లా శేషశ్యామలంగా మారుస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహానాడులో తెలియజేయడం జరిగింది ఇవన్నీ కూడా అబద్ధపు మాటలు అబద్ధపు పథకాలు అబద్ధం ప్రజల మభ్యపెట్టే కాలం గడుపుతున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలను అత్యంత దారుణంగా చంపుతూ మరియు కేసులు ఎఫ్ఆర్ చేయకుండా చంద్రబాబు రాజ్యాంగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నడుస్తుంది అని తెలియక చెప్పదు తప్పదు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడానికి పోతే డబ్బులు లేనిదే ఎఫ్ఐఆర్ చేయడం లేదు డబ్బులు ఉన్నవాళ్లకే చట్టాలు చుట్టాలుగా మారుతున్నాయి పేద ప్రజలకు చట్టం న్యాయము అందడం లేదు కాబట్టి కడప జిల్లా ఎస్పీ స్పందించి ఎరుకుల సామాజిక వర్గం చెందిన కండ్లి చిన్న రాయుడు కుటుంబానికి చట్టప్రకారం ఆదుకోవాలని కోరడమైనది

## పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

## :- ఎమ్మెల్యే కేయి శ్యాంకుమార్



పత్తికొండ : పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కేయి శ్యాంకుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం పత్తికొండ మండలం కోతిరాళ్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో అధికారులు ఏర్పాటు చేసిన "వనం మనం" కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూఉపరితలం పై కాలుష్యం దినదినాభివృద్ధి చెందుతుందని, ఫలితంగా ఓజోన్ పొరకు చిన్నచిన్న రంధ్రాలు ఏర్పడి వాతావరణం లొ వేడి ఎక్కువవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణంలొ పెను మార్పులతొ అకాల వర్షాలు, సకాలంలో వర్షాలు రాకపోవడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన తెలిపారు. పర్యావరణ సమతుల్యం కోసం ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని ఆయన తెలిపారు. చెట్లు నాటడం ద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయని, పంటలు బాగా పండుతాయని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణలొ భాగంగా భూమిని కాపాడుకునేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని ఆయన పిలుపునిచ్చారు. అశోకుడు రోడ్డుకు ఇరువైపులా చెట్లను నాటించాడని మనం పుస్తకంలో చదువుకున్నామని, పర్యావరణ పరిరక్షణ కోసం అశోకుడు ఆనాడే బీజం వేశాడని తెలిపారు. అశోకుడు ని ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అత్యధికంగా చెట్లను పెంచే కార్యక్రమాన్ని చేపట్టాడన్నారు. ప్రతి ఒక్కరు వారానికి కనీసం పది మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ క్లస్టర్ ఏపీడీ లక్ష్మన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేషు, శ్రీనివాసులు గౌడ్, ఏపీవో వెంకటేశ్వర్లు, క్లస్టర్ టిఎ ఆవుల రత్నం, తెలుగుదేశం పార్టీ నాయకులు మధ్యానమయ్య, లాలప్ప, ఆదినారాయణ, నారాయణ, ఉపాధి హామీ సిబ్బంది, పలువురు తెదేపా నాయకులు , కార్యకర్తలుపాల్గొన్నారు.



## ఈ నెల 11 న వైఎస్ షర్మిలా రెడ్డి కర్నూలు పర్యటన విజయవంతం చేయండి.

### - మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు



కర్నూలు :: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో షర్మిలమ్మ పర్యటనలు ఉన్నాయని వాటిలో భాగంగా కర్నూలు జిల్లాలో ఈనెల 11వ తేదీన సాయంత్రం మూడు గంటలకు షర్మిలమ్మ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగే కార్యకర్తల సమావేశమునకు విచ్చేయుచున్నారని కనుక ఈ సమావేశమునకు కాంగ్రెస్ నాయకులు, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంస్థల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలెనని జిలాని భాష తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, ఏ వెంకట సుజాత, ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుభాన్, అబ్దుల్ హై, ఐఎన్టియుసి ఆర్ ప్రతాప్ కిషోర్, గోవిందు, శేఖర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులు హరిస్తే ఉద్యమం తీవ్రతరం చేస్తాం.



నంద్యాల : లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా జూల్కె 9న కార్మికవర్గం దేశవ్యాపితంగా సమ్మెకు సన్నద్ధమవుతున్న దశలో మన రాష్ట్రంలో పనిగంటలు పెంచుతూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని సీఐటీయూ జిల్లా కమిటీ గా తీవ్రంగా ఖండిస్తున్నమని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి ఏసురత్నం ఏ నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శి వీ, బాల వెంకట్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు గురువారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడుతూ కార్మిక సంక్షేమం దృష్ట్యా లేబర్ కోడ్స్ అమలును రాష్ట్రంలో నిలిపివేయాలని 8 గంటల పనికోసం పోరాడి సాధించుకున్న కార్మికవర్గంపై 12 గంటల పనిని రుద్దుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజా వ్యతిరేకం. కార్మికుల రక్తమాంసాలు పిండి కార్పొరేట్‌లకు లాభాలు కట్టబెట్టేందుకే చంద్రబాబు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి జరుగుతున్న కాలంలో మానవ శ్రమను తగ్గిస్తున్న ఆధునిక యుగంలో పనిగంటలు తగ్గించాల్సింది పోయి పెంచడం దారుణం. పైగా కనీస వేతనాలు పెంచడానికి ప్రభుత్వం సిద్ధపడలేదు. ఒకవైపు ధరలు పెరిగి శ్రామికుల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. కొనుగోలు శక్తి తగ్గి ఆర్థిక మాంద్యానికి దారితీస్తున్నది. ఈ స్థితిలో పనిగంటలు తగ్గించి అదనపు ఉపాధిని కల్పించాల్సిందిపోయి నిరుద్యోగాన్ని పెంచే ఈ చర్య అభివృద్ధి నిరోధకమైంది. తక్షణం లేబర్ కోడ్స్‌ను, దాని అనుబంధ రూల్స్‌ను ఉపసంహరించుకోవాలని వారు అన్నారు. దీనికి వ్యతిరేకంగా జూల్కె 9న జరగనున్న జాతీయ సమ్మె దేశవ్యాప్తంగా 10 దేశవ్యాప్త కార్మిక సంఘాలు సమ్మెకు పిలిపిచ్చాయని కేంద్రంలో ఉన్న బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసల్లాగా చేసే ప్రయత్నం నీకు మన రాష్ట్రంలో లో ఉన్న టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం కార్మికులకు తీవ్రమైనటువంటి ద్రోహం చేస్తూ క్యాబినెట్లో కార్మిక హక్కుల పని గంటల పై నిర్ణయం చేయడం సరైనది కాదు అని ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని వారు అన్నారు. ఈ విధానాన్ని యావత్ కార్మికవర్గం ఐక్యంగా ప్రతిఘటించాలనారు,


## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం...

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు : జూన్ 5 వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఆదోని డిఎస్పీ కార్యాలయంలోని పోలీసు అతిథి గృహం ముందు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మొక్కను నాటారు. వనమహోత్సవం - 2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడదామని , పర్యావరణాన్ని కాపాడుటలో ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని కోరారు. ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయని , పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదోని డిఎస్పీ హేమలత, ఆదోని పట్టణ సిఐలు పి. నల్లప్ప , కె. శ్రీరామ్, రామలింగమయ్య, రాజశేఖర్ రెడ్డి , ఎస్సైలు పాల్గొన్నారు.

## కార్తికే ఏజెన్సీ కార్మికులకు బియ్యపు ఈపీఎఫ్ సక్రమంగా చెల్లించాలి.



శ్రీశైలం : : శ్రీశైలం దేవస్థానంలో పరిధిలో కార్తికే ఏజెన్సీ కార్మిక హక్కులను కలరాస్తుందని వారి హక్కులను కాపాడాలనికేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను. కనీస వేతన చట్టాన్ని అమలు చేసి జీతాలు పెంచాలనీ.టి యు సి ఐ డిమాండ్ చేయడమైనది శ్రీశైలం నియోజకవర్గంలో స్థానిక టి యు సి ఐ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆశీర్వాదం మాట్లాడుతూ శ్రీశైల దేవస్థానంబి పరిధిలో కార్తికే ఏజెన్సీ కింద. దాదాపు 1100 పైగా కార్మికులు తోటమాలి శాంతిషన్. అనేక విభాగాల్లో కార్మికులు పనిచేస్తుంటారు. అయితే కార్తికే ఏజెన్సీ. కాంట్రాక్టు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని. సక్రమంగా పిఎఫ్ ఈపీఎఫ్. గత కొన్ని ఏళ్లుగా కార్మికులకు సరిగా చెల్లించలేదని. కార్మిక చట్ట ప్రకారం. ప్రతి కార్మికుడికి. కొంత డబ్బులు. దేవస్థానం కాంట్రాక్టుకలిపి పీఎఫ్ ఈపీఎఫ్ చెల్లించాలి కొంతమంది కార్మికులకు తక్కువగా పీఎఫ్ ఈపీఎఫ్ చెల్లిస్తున్నారని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేదని. కార్మికుల హక్కులను అడిగిన వారిని. కొంతమంది దేవస్థానంలో పనిచేసే. తోటమాలి విభాగం ఉన్నటువంటి తాత్కాద ఉద్యోగస్తులు కార్మికులను బైపిచ్చి పనులు చేయిస్తున్నారని. తనకి ఇష్టమైన చోట అనేక పనులు చేయిస్తున్నాడని పేరుకు మాత్రమే తోటమాలి కాంట్రాక్ట్ కార్మికులు ఇదంతా కార్తికే ఏజెన్సీ కింద పనిచేసేవారే. కాంట్రాక్ట్ సిటీల్లో కేవలం తోటలు అభివృద్ధి కోసమే కొంతమంది కార్మికులను కేటాయించుకున్నారు అయితే అనేక రంగాల పనులు తోటమాలీలతో చేపిస్తున్నారని. కార్మికులు పోతున్నారు. తక్కువ జీతాలు ఇచ్చి పని చేయించుకుంటున్నారని. గత వైసిపి ప్రభుత్వం లో అప్పట్లో ఈవోకు దేవాదాయ శాఖ కమిషనర్ కి. మినిస్టర్ కి నియోజవర్గ.ఎమ్మెల్యే కలెక్టర్లకి కార్మికుల శ్రమదోపిడి గురించి చెప్పినప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదని. ఇప్పటికి శ్రీశైలం దేవస్థానంలో పరిధిలో ఉన్న కార్తికే ఏజెన్సీ కార్మికుల శ్రమలు దోపిడీ చేస్తుందని. ఇప్పటి ప్రభుత్వమైన కార్మిక హక్కులను కాపాడి శ్రమకు తగ్గ ఫలిత ఇవ్వాలని సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ని అమలు చేయాలని పిఎఫ్ ఈపీఎఫ్ సక్రమంగా కట్టెల చర్యలు చేపట్టాలని. కార్మికులకు పని భద్రత ఆరోగ్య భద్రత కల్పించాలని కాలానికి అనుకూలంగా జీతాలు పెంచాలని ఎండోమెంట్ కమిషనర్ . దేవాదాయ శాఖ మినిస్టర్. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కార్మికుల తరపునుంచి కోరడమైనది . ఈ కార్యక్రమంలో టి యు సి ఐ స్థానిక నాయకులు వై శీను పి మల్లికార్జున కే వెంకటేశం శిక్షావలి. బి రవి. పాపయ్య.. అచ్చమ్మ.మల్లమ్మ. అంకన్న మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛ హరితాంధ్ర కోసం అడుగేద్దాం.. ప్లాస్టిక్ పెన్నుభూతాన్ని తరిమేద్దాం.. ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం.



: గిద్దలూరులో వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "వన మహోత్సవం" కార్యక్రమాన్ని ఈరోజు ఉదయం గిద్దలూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రాంగణంలో ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులతో కలిసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి నీరు పోశారు.. ప్రతీ ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రతిజ్ఞ చేయించారు.. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రకృతి అంటే ఏ ఒక్కరి సొత్తూ కాదనీ, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. అడవులను కాపాడుకోవడం, జలవనరులను సంరక్షించుకోవడం మన కర్తవ్యం అని తెలిపారు. అందుకే ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం

## ఆనారోగ్యంతో బాధపడే వారికీ, ఆపన్న హస్తం.. ముఖ్యమంత్రి సహాయనిధి.



**రాయలసీమ న్యూస్ జూన్ 05 :**గిద్దలూరు నియోజకవర్గంలోని 55 మందికి రూ. 56,78,882 - 00, లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే ముత్తుముల. గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు గురువారం ఉదయం నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 55 మందికీ 5 విడతగా మంజూరు అయిన, రూ, 56,78,882-00 ల ( అక్షరాల యాభై ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనబై రెండు రూపాయలు) ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కులను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఆపన్న హస్తం అని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్ లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికీ అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పొందవచ్చునన్నారు.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు ఎటువంటి

## మోట్లపల్లి గ్రామంలో విషాదం ఈతకు వెళ్లిన ముగ్గురు పిల్లలు వారిలో ఇద్దరు మృతి ఒకరి పరిస్థితి విషమం



చిత్తూరు జిల్లా : పలమనేరు నియోజకవర్గం వీకోట మండలం కృష్ణాపురం పంచాయతీ మోట్లపల్లి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు ముగ్గురు పిల్లలు సరదాగా చెరువు వద్దకు ఈత కొట్టడానికి వెళ్లి ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందగా మరో బాలుని హాస్పిటల్ తరలించారు ప్రస్తుతం ఆ బాలుడు పరిస్థితి కూడా విషమంగా ఉందని అన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుల వివరాలు సేకరిస్తున్నారు.మరిన్ని వివరాలు పోలీసుల వారి దర్యాప్తులో తెలియనున్నది.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



దేవనకొండ : మండల పరిధి లోని వెలమకూరు గ్రామానికి చెందిన బోయ హరిబాబు వయసు 36 సంవత్సరాలు తండ్రి తిమ్మప్ప అను రైతు వెలమకూరు గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఆర్ యం పి డాక్టర్ గా పనిచేస్తూ మరియు కొంత పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ, జీవనం సాగిస్తున్నాడు పంటలు సరిగ్గా రాక సుమారుగా పది లక్షల రూపాయల వరకు అప్పు అయింది చేసిన అప్పులు ఎలా కట్టాలో తెలియక జీవితం పై విరక్తి చెంది చనిపోవలని నిర్ణయించుకున్నాడు వెలమకూరు గ్రామ శివారులో గల జమ్మి చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడు చనిపోయిన వ్యక్తి యొక్క భార్య బోయలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నారాయణ, శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకువాలి

కడప : : నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థల మోసపూరిత ప్రకటనలతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని బహిరంగంగా తెలిందని వారి ఆస్తులపై ఐటి దాడులు చేపట్టి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్రం అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్ తెలిపారు. గురువారం కడపలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ వద్ద ఆర్.ఎస్. ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా డి. యం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థల మోసాలు మరొకసారి బట్టబయలు అయ్యాయని, జెఈఈ అడ్వాన్స్ ఫలితాలు ప్రతి సం. మాదిరిగానే ఎవరికో వచ్చిన ర్యాంకులను తమ కళాశాలల్లో వచ్చినట్లు గా మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటనలు ఇవ్వడంలో వారి మోసం బయట పడిందన్నారు. కార్పొరేట్ మాయాజాలం, ఎప్పటికీ మానుకోనని మోసపు ప్రకటనలు చేస్తున్నారు ఈ నెల 3వ తేదీన ప్రధాన పత్రికలల్లో నారాయణ, చైతన్య కార్పొరేట్ కాలేజ్ లు జె ఇ ఇ అడ్వాన్స్ ఫలితాల లలో ఇచ్చిన ప్రకటనలు అల్ ఇండియా 3 ర్యాంక్ మజీద్ హుసైన్ అండ్ 6 ర్యాంక్ అక్షత్ సేమ్ ర్యాంక్స్ సేమ్ హాల్ టికెట్ నంబర్స్. ఇద్దరు నిస్సిగ్గుగా ప్రకటించుకున్నారు. ఇంకా లోనికి వెళ్లి పరిశీలిస్తే 23,27,30, 37. 34 వ ర్యాంక్ పరిశీలిస్తే ఒకే హాల్ టికెట్ నెంబర్ పేర్లు వేరు ఇలా కూడా ఉంటాయా ఈ మోసాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి విచారణ చేయాలని, ఈ కార్పొరేట్ నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలు అడ్డదారిలో ఫలితాలను ప్రకటించుకోవడమే కాకుండా, ఇంకా చాలా అక్రమాలకు పాల్పడ్డారని వాటి పై విచారణ జరపాలన్నారు... సాక్షాత్తు రాష్ట్రం మంత్రిగావున్నా నారాయణ తమ విద్యాసంస్థలు తప్పుడు ప్రకటనలతో విద్యార్థులను మోసం చేస్తున్న ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నారాయణ స్కూల్స్, కాలేజీ లల్లో విద్య కంటే వ్యాపరమే ప్రధాన లక్ష్యం అయిందని దానికోసం విద్యార్థుల తల్లిదండ్రులను మోసాలతో ఆకర్శించి.. ఇంటర్ బోర్డు స్కూల్ ఎడ్యుకేషన్ నిబంధనలను గాలికి వదిలేసి ఇంజనీరింగ్, మెడికల్ కు అడ్వాన్స్ కోర్స్ లు అంటూ విద్యార్థుల తల్లిదండ్రులను




మోసం చేస్తూ శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు స్కూల్ ఎడ్యుకేషన్ నుండి కొత్త కొత్త కోర్స్ ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. ఒక్కఉమ్మడి కడప జిల్లా లోనే 40కి పైగా శ్రీ చైతన్య




స్కూల్స్, రెసిడెనషల్స్ స్కూల్స్ ఏర్పాటు చేసి సంవత్సరానికి 100కోట్ల విద్యా వ్యాపారం చేస్తున్నారని, ఇదే విధంగా రాష్ట్రం దేశవ్యాప్తంగా నారాయణ, శ్రీ చైతన్య విద్యా సంస్థలు వేల కోట్ల విద్యా వ్యాపారం తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని, వీటిపైన సిబిఐ విచారణ జరపాలని, విద్యా వ్యవస్థను నాశనం చేసే ఈ విద్యా మోసగాళ్ళ ఆటలు కట్టాలని డిమాండ్ చేశారు. జెఈఈ అడ్వాన్స్, నీట్, ఇంటర్, పదవ తరగతి ఇలా ప్రతి ర్యాంకులను నయానో, భయానో కొనుగోలు చేయడమో, మోసం చేస్తూ ఏదోకటి ఎక్కడో ర్యాంకులు వస్తే వాటిని రాష్టం అంత ప్రచారం చేసుకుంటున్నారని వీటిపైన వీరి అక్రమాలను ఒక్కొకటిగా ఆర్ ఎస్ ఎఫ్ బయటికి తీసి ప్రత్యేక ఆందోళన నిర్వహిస్తామని విద్యార్థుల పక్షాన, విద్యార్థుల సంక్షేమం కోసం పోరాడతాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయి కౌన్సిల్ సభ్యులు సన్నీ,శ్యాం,ఆదిత్య, సాగర్, శివ, చరణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ సమస్య టెర్రరిజం కాదు.. పర్యావరణం



మానవుడు ముందుచూపు కోల్పోయి భూమిని నాశనం చేస్తున్నాడు అంటాడు ఆల్బర్ట్ స్విట్జర్. మనిషి దురాశ పర్యావరణ కాలుష్యానికి కారణమౌతోంది. ఈ కాలుష్యం వల్ల భూమి వేడెక్కుతోంది. భూసారం క్షీణిస్తున్నది, అడవులు కనుమ రుగవుతున్నాయి. అభివృద్ధిపేరుతో సాగిస్తున్న జీవనయానం మనిషిని పతనం అంచులకు చేర్చింది. నేడు ప్రపంచ సమస్య టెర్రరిజం కాదు, కాలుష్యం.

### లైక్ చేసినా వీసా రద్దు.. ఇదేనా అమెరికా న్యాయం?

వందేళ్ల క్రితం భారత భూభాగంలో 40 శాతంగా వున్న అడవులు క్రమేణా అంతరించి పోతున్నాయన్నది వాస్తవం. ప్రాణాధారమైన చెట్లను సంరక్షించుకోవాలి. ఇలా కలుషితమైపోతున్న ప్రాణవాయువును స్వచ్ఛమైనదిగా మార్చుకోవాలంటే ఇంటింటా చెట్లను నాటాలి. అడవులను సంరక్షించాలి. భూగోళం మీద మనిషితో పాటు దాదాపు 14 లక్షల జీవ జాతులున్నట్లు అంచనా. అంచనాకి రానివి ఎన్ని ఉంటాయో తెలియదు.

### ఇలాంటి జీవితం... ఎప్పటికీ ఖాళీ గ్లాసే ప్రకృతితో మమేకం అవ్వకుండా..

భూగోళం మీద ప్రధానంగా నాలుగు బయోలాజికల్ సిస్టమ్స్ వున్నాయి. ఇవి మనిషి మనుగడకు, జీవికకూ, ప్రధానమైనవి. కానీ దురదృష్టవశాత్తు మనిషి వాటి మీద చేస్తున్న దాడి తీవ్రమైనది. ప్రస్తుతం మనిషి కోర్కెలను భూమి సైతం తీర్చలేని పరిస్థితి ఏర్పడింది. పర్యావ రణాన్ని, ప్రపంచాన్ని, భూగోళాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనిషి మీదే వుంది. ఆది మానవులు ప్రకృతిని ఎంతో ఆరాధించేవారు. కానీ నేడు ఆధునిక మానవుడు అన్ని తెలిసి ప్రకృతిని హరిస్తూ తన మనుగడకు ముప్పు తెచ్చుకొంటున్నాడు. ఒకప్పుడు భూమిపై 3.4 కోట్ల చదరపు కిలోమీటర్లు అడవులు విస్తరించి ఉండేవి. నేడు వాటి విస్తీర్ణం సగానికి పైగా తగ్గిపోయింది. దేశంలో పర్యావరణ సమతుకానికి 33 శాతం భూభాగంలో అడవులు ఉండాలని 1952-1988 నాటి జాతీయ అటవీ విధానాలు తీర్మానించాయి. ఆ స్ఫూర్తికి తూట్లు పొడవడంతో అడవులు 22 శాతానికి పడిపోయాయి. ప్రభుత్వాలు అటవీ విస్తీర్ణం పెంపొందించడానికి ఉద్దేశించిన కార్యక్రమాలు నెరవేరలేదు. మనిషి ప్రకృతితో మమేకం అవ్వకుండా.. భూగోళంతో సమతుల్యం లేకుండా చేసే అభివృద్ధి ముందుకు సాగదు. విలువైన సహజ వనరులను మానవాళి అవసరాలకు పొదుపుగా వాడుకొని వాటిని భవిష్యత్ తరాలకు భద్రంగా అందించడం కనీస ధర్మం. ఈ బాధ్యత, ప్రభుత్వాలపై, పౌరసమాజంపై ఎంతో ఉంది.

### ఈ ఆట మైదానంలో కాదు.. మాయాజాలంలో వాతావరణ దుష్ఫలితాల వలన..

ప్రస్తుతం మన దేశంలోని 14 పెద్ద నదులు, 55 చిన్న నదులు పారిశ్రామిక, వ్యవసాయ వ్యర్థాలతో కలుషితం అవుతున్నాయి. ఇక రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకం వల్ల హానికర వ్యర్థాలు భూగర్భంలోకి చేరిపోతున్నాయి. ప్రపంచంలోని మొదటి పది కాలుష్య నగరాల్లో అధిక భాగం భారత్‌లోనే ఉండటం ఆందోళన కలిగించే అంశం. చెట్లను నరకడం, చెరువులను పూడ్చడం, కొండలను పిండి చెయ్యడం వంటి దుశ్చర్యలతో భూతాపం ప్రమాదకరమైన స్థాయికి చేరింది. దీంతో రుతువులు గతి తప్పాయి. వాతావరణ మార్పులు పర్యవసానంగా భీకర ఎండలకు సముద్ర మట్టాలు పెరిగి ఉప్పెనలు వస్తున్నాయి. కుండ పోత వానలతో వరదలు ముంచెత్తి వ్యవసాయాన్ని, రైతాంగాన్ని కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి. ప్రకృతి విధ్వంసం ఇలాగే కొనసాగితే మనిషి భవిష్యత్ ప్రశ్నార్థకమే. ఇటువంటి విష పరిణామాలు మనిషి స్వయంకృతాపరాధాలే..

### ఈ బకాయిలను విడుదల చేయండి! ప్రకృతిని ఆరాధించడమే ప్రధానం కావాలి!

ఈ భూమిపై ఉన్న ప్రతి జీవరాశి ప్రకృతికి లోబడి మసలు కోవాలసిందే. పర్యావరణ పరిరక్షణలో నేల తల్లిని కాపాడటంలో భారత్ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవాలి. వికసిత్ భారత్ నిర్మాణంలో పర్యావరణ పరిరక్షణ. ప్రకృతిని ఆరాధించడం ప్రధానం కావాలి. ప్రకృతినే కబళించే విధంగా మనిషి అహేతుక వైఖరి విడనాడాలి. అలాగే ప్రభుత్వాలు సైతం పర్యావరణ చట్టాలపై అవగాహన పెంచాలి. పరహితమే తప్ప తన హితం ఎరుగని ప్రకృతిని మానవుడు దారుణంగా క్షోభ పెట్టడం మానవాళి మనుగడకు మహాపరాధం. కావున ఇకనైనా మనిషి తన పంథా మార్చుకోవాలి.

# డాలస్‌లో తెలంగాణ గుండెచప్పుడు

దిగులు.. తరాలను తరిమిన దిగులును జయించిన గాయాల హృదయాలన్నీ గుమిగూడి సామూహిక గెలుపు గేయాన్ని ఆలపించడం ఎంత చారిత్రక సన్నివేశం? ఓడి.. ఓడి.. పడి.. పడి.. సకల శక్తులతో తలపడి చివరికి నిలబడ్డ వారంతా ఏకమై మన తెలంగాణను గానం చేయడమెంత అద్వితీయం? ప్రియమైన డాలస్.. లవ్ యూ. నీవెంత చారిత్రక సన్నివేశానికి వేదికగా మారావో తెలుసా? మొన్న నీ వేదిక మీద జరిగిన గులాబీ జెండా రజతోత్సవం, సంబురం మాత్రమే కాదన్నది నీకు అర్థమైపోయుంటుంది. ఏటా జరిగే గాలివాటపు గెట్ టు గెదర్ గోల కూడా కానేకాదని స్పష్టంగా తేటతెల్లమైపోయుంటుంది. నీకు స్పార్టకస్ కథ, మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్ చరిత్ర తెలుసు కదా? తరాలకు తరాల పాటు మా తెలంగాణది కూడా స్పార్టకస్ బతుకే. 'ఐ హావ్ ఏ డ్రీమ్' అని మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్ అమెరికా చరిత్రను కొత్త కలల నదిలోకి దింపినట్టు.. మా తెలంగాణ చరిత్రను కూడా కేసీఆర్ వెలుగుల నదిలోకి నడిపించారు. అందుకే కేసీఆర్ అందించిన జెండాను ఖండాలన్నింట్లో నివసిస్తున్న తెలంగాణ బిడ్డలు ఎత్తిపడుతున్నారు. వివక్ష ఒడిలో కొలువైన కొలువులను అందుకోలేక, పక్షపాత రోగగ్రస్త ప్రభుత్వాలతో చేతులు కలపలేక, పోరు దారిలో దశాబ్దాలను కోల్పోయింది తెలంగాణ సమాజం. సొంత నేలపైనే పరాయి పాలకులు ఆశ్రిత మానవ సమూహంగా మార్చేస్తుంటే, మానవాగ్నిగా మారి నలుచెరుగులా తెలంగాణ అగ్నిపర్వతాలుగా మారిపోయింది. కాలం పొడవునా అవమానాలను, ఆవేదనను దిగమింగింది. అంతెందుకు ఊరు కాని ఊరు, దేశం కాని దేశమొచ్చినా తానా, ఆటాల్లో కూడా తెలంగాణ వారసత్వం దిగాలుగా నిలబడాల్సిన దుస్థితి. ఈ మొత్తం వేదనా సముద్రంలో నుంచి తెలంగాణను ఒడ్డుకు చేర్చడమే కాదు, ఎన్నో విజయశిఖరాలను అధిరోహించేలా చేసిన రాజకీయ శక్తి బీఆర్ఎస్ పార్టీ. అందువల్లనే దేశం వెలుపల ఏ భారతదేశ రాజకీయ పార్టీకి సాధ్యపడని, సాకారమవ్వని మానవీయ మహా మేళాలాగా డాలస్‌లో బీఆర్ఎస్ రజతోత్సవం జరిగింది. నిజానికి టీడీపీ లాంటి ప్రాంతీయ రాజకీయ పార్టీలు, బీజేపీ వంటి జాతీయ పార్టీల పునాది వర్గాలు, వారి తర్వాతి తరాలు దశాబ్దాల క్రితమే విదేశాల్లోని వివిధ రంగాల్లో విస్తరించాయి. ఆయా పార్టీలకు ఆవిర్భావంలోనే విదేశాల్లో శక్తుల సంఘీభావం, వివిధ రకాల మద్దతు సులభంగా సమకూరింది. కానీ, బీఆర్ఎస్ పార్టీది చాలా విభిన్నమైన పరిస్థితి. నిర్బంధం పడగలో విశ్వాసం కోల్పోయిన సమాజాన్ని సమీకృతం చేసి, విముక్తి కోసం ఏకతాటిపైకి నడిపించడానికి తెలంగాణలోనే అనేక తిప్పలు పడాల్సివచ్చింది. ఇక విదేశాల్లో, అందునా అమెరికాలో తెలంగాణ బిడ్డలు ఏకం కావడానికి ఎన్ని అవాంతరాలో కదా? అయినా ఉమ్మడి రాష్ట్రంలో, దేశంలో, దేశం ఆవల, అవకాశాల చుట్టూ వేయబడ్డ వివక్ష కంచెను దాటడానికి ఎన్నో కష్టాలు పడ్డ తెలంగాణ బిడ్డలు.. అమెరికాలో ఉన్నా, ఆఫ్రికాలో ఉన్నా అడుగడుగునా తెలంగాణ ఉద్యమ విజయాన్ని ఆకాంక్షించారు. రాష్ట్రం సాకారమయ్యాక కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ వ్యవసాయ, సాగునీటి, పారిశ్రామిక, ఐటీ, సేవల రంగాల్లో స్వల్ప కాలంలోనే సాధించిన ప్రగతిని గర్వంగా విజయగాథలుగా విదేశీ మిత్రులతో పంచుకున్నారు. పరాయి దేశంలో సొంత గడ్డ బాధలు వల్లెవేసిన నోటితోనే దాని అద్భుత విజయాలు వివరించే అవకాశం కలగడం ఎంత ఆత్మగౌరవాన్ని సమకూరుస్తుందో వర్ణించలేం. ఆ ఆత్మగౌరవ ఆకాశమే కేటీఆర్‌పై డాలస్‌లో అంతటి అభిమానమై వర్షించింది. కేటీఆర్‌కు అమెరికా ఏమీ కొత్త కాదు. కెరీర్ తొలి దశలోనే సుదీర్ఘ కాలం అగ్రరాజ్యంలో అవకాశాల మధ్యలో ఆయన మెలిగారు. కానీ, ఈసారి అమెరికాలోని తెలంగాణ కుటుంబాలకు మానవీయ అనుభూతిని కేటీఆర్ ఇచ్చి రాగలిగారు. వేలాది ఎన్నారై కుటుంబాలతో ఆత్మీయబంధాన్ని బీఆర్ఎస్‌కు నిర్మించగలిగారు. ఉద్యమం తర్వాత పాలనా అనుభవం, మళ్లీ ఏడాదిన్నరగా తెలంగాణ పరిరక్షణ కోసం పెనుగులాటలో అర్థమైన జీవితాన్ని మనసారా మన వాళ్లతో పంచుకొని, వారందరి గుండెల్లో తెలంగాణ మమకారాన్ని సుస్థిరపరచగలిగారు. అసలది రాజకీయ పార్టీ రజతోత్సవంలా కాక, విదేశాల్లోని తెలంగాణ కుటుంబాల ఐక్యతాసభగా నడిచింది. కేటీఆర్ వారందరికీ అంతలా ఎందుకు కనెక్ట్ అయ్యారు? నాయకుడికి మించి ఆత్మీయుడిగా ఎలా మారగలిగారు? అనే సందేహాలకు తెలంగాణలోనే సమాధానం ఉంది కదా! కేసీఆర్ నాయకత్వంలో ఐటీ, పరిశ్రమల మంత్రిగా తొమ్మిదేండ్లలోనే రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 18 వేల పరిశ్రమలు, 16 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించిన కేటీఆర్ పాలనా సామర్థ్యం విదేశాల్లో ఉన్న తెలంగాణ నిపుణులకు చాలా స్పష్టంగా తెలుసు. ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ ద్వారా ఖాయిలా పడ్డ 334 చిన్న తరహా పరిశ్రమలకు తిరిగి ఊపిరిపోయడమే కాదు, మూతపడిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ, సిర్పూర్ పేపర్ మిల్లు, కమలాపూర్ రేయాన్స్ ఫ్యాక్టరీలను మళ్లీ తెరిపించిన కేసీఆర్ పాలనా చరిత్ర, కేటీఆర్ నాయకత్వ తీరు ప్రపంచ దేశాల్లో వివిధ రంగాల్లో పనిచేస్తున్న తెలంగాణవారందరినీ సహజంగానే ఆకర్షించకుండా ఉంటాయా! అందుకే కేటీఆర్ ప్రవాస తెలంగాణ సమాజానికి ప్రియమైన సోదరుడిగా మారారు. నేపథ్యమే కాదు, కేటీఆర్ ప్రసంగం కూడా రాజకీయ ఉపన్యాస శైలికి పూర్తి భిన్నంగా సాగి అందరి మనసులు గెలుచుకున్నది. వర్తమానంలో తెలంగాణ నైపుణ్యం సృష్టిస్తున్న వనరులు, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లు ఇలా ఎన్నో కీలకమైన అంశాలను లోతుగా విశ్లేషిస్తూ,

## మొక్కలు నాటండి... పర్యావరణాన్ని కాపాడండి

(హరితంధ్రతో పచ్చని చెట్లు పెంపకం)

(పట్టణంలోని 21వ అంగన్వాడి కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమం )

(చిన్నపిల్లలకు పర్యావరణం పై అవగాహన కల్పించిన అంగన్వాడి కార్యకర్త అన్నలదాసు వాణి)



ఆత్మకూరు : ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని 21వ అంగన్వాడి కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు ముందుగా అంగన్వాడి కార్యకర్త అన్నల దాసు వాణి ఆధ్వర్యంలో చిన్నపిల్లలతో మొక్కలు నాటి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త మాట్లాడుతూ పర్యావరణం పై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు చిన్నపిల్లలకు అంగన్వాడి కేంద్రంలో చిన్న వయసు నుంచి మొక్కల పెంపకం పై అవగాహన కల్పిస్తే రాబోయే భవిష్యత్తులో పర్యావరణం పై ముందు జాగ్రత్త ఉంటుందని వివరించారు 21వ అంగన్వాడి కేంద్రంలో చిన్నపిల్లలకు ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ పిల్లలకు వివిధ రకాల పౌష్టిక ఆహారాన్ని అందించే విధంగా ముందుంటామని తెలియజేశారు ముఖ్యంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలనీ ప్రజలకు చిన్నపిల్లలకు అంగన్వాడి ఉన్నత అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా అనురాధ కాలనీ ప్రజలు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం..

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దాం

**ఆత్మకూరు మండలంలోని పంపనూరు వద్దనున్న నగరవనంలో మొక్కలు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, సిఎఫ్ఓ యశోదాబాయి, తదితరులు..**



అనంతపురం, : ఆత్మకూరు మండలంలోని పంపనూరు గ్రామం వద్దనున్న నగరవనంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం - 2025 సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, సిఎఫ్ఓ యశోదాబాయి, తదితరులు మొక్కలు కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం - 2025లో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం.. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దాం.. పచ్చని పుడమిని భావితరాలకు అందిద్దాం అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, రాప్తాడు ఎమ్మెల్యే, సిఎఫ్ఓ తదితరులు పాల్గొని మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, జిల్లాలో విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎ.మాలోల, ప్రోగ్రాం అధికారి గురు ప్రభాకర్, ఆర్డీఓ కేశవనాయుడు, ఎస్డీసి రామ్మోహన్, అటవీ శాఖ ఎఫ్ఆర్ఓలు శ్రీనివాసులు, మధుబాబు, చంద్రశేఖర్, జిల్లా పరిషత్ సీఈవో రామసుబ్బయ్య, డ్వామా పీడీ సలీం భాష, ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో

# పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పచ్చని చెట్లను కాపాడుకుందాం ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం**

**చెట్ల ఆవశ్యకత పై అవగాహన కల్పిద్దాం ప్రతి నీటి చుక్కను సద్వినియోగ పరుచుకుందాం**

**చెట్లను నరకకుండా చూద్దాం అటవీ సంపదను కాపాడుకుందాం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,**



పుట్టపర్తి : శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎద్దుల కొండ ప్రాంతంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జిల్లా కలెక్టర్ చేతన్ జిల్లా డివిజన్ అధికారులు ప్రజలు సత్యసాయి బాబా సేవాదళ్ సభ్యులు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ ప్రాధాన్యత గురించి భావితరాలకు చెట్లు ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతన్ అందరి చేత పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఇది ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని ప్రతి నీటి బొట్టును ఆదా చేసుకుందామని ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పుట్టపర్తి లోని ఎద్దుల కొండలో మొక్కలు నాటామని పర్యావరణాన్ని రక్షించే ఈ బృహత్తర కార్యక్రమంలో నేను పాల్గొనడం చాలా ఆనందాన్ని ఇస్తుందని. చెట్లు మానవ జీవన మనుగడకు ఎంతో ఉపయోగపడతాయని. ప్రతి ఒక్కరూ విధిగా చెట్లను నాటి మరొకరికి ఆదర్శంగా నిలచి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని పచ్చని చెట్లు ప్రగతికి సోపానం అని నేటి కాలంలో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వంటి వస్తువులను పూర్తిగా నిషేధించాలని. అంతేకాకుండా వర్షాలు సమృద్ధిగా కురవాలి అన్న కాలుష్యాన్ని నివారించి ఆరోగ్యపరమైన ఆక్సిజన్ మానవ జీవన మనుగడకు అందించాలన్న చెట్లు ఎంతో అవసరం అని అటువంటి చెట్లను నరకకుండా అటవీ సంపదను కాపాడుకొని భావితరాలకు మనం బాసటగా నిలుస్తూ. చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి నీటి చుక్క కూడా వృధా చేయకుండా కాపాడుకుందామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, తో పాటు శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతన్, ఆర్డీవో సువర్ణ, డీఎస్పీ విజయ్ కుమార్, సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జిల్లా అధికార యంత్రాంగం, అటవీ శాఖ అధికారులు,ఒకసారి సేవాదళ్ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చెట్లను నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చెట్లను కాపాడుకోకపోతే..

# స్వచ్ఛమైన గాలిని కూడా కొనే పరిస్థితి వస్తుంది

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పరిటాల శ్రీరామ్**

**ఎంపీడీఓ కార్యాలయంలో మొక్కలు నాటిన శ్రీరామ్**

**ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు జాగ్రత్తగా పని చేయాలని సూచన**

**మీ వలన ప్రభుత్వానికి ఇబ్బంది రాకూడదన్న శ్రీరామ్**



అనంతపురం : మొక్కలు విరివిగా నాటి..వాటిని మనం కాపాడుకోకపోతే.. రేపు స్వచ్ఛమైన గాలిని కూడా డబ్బు పెట్టి కొనే పరిస్థితి వస్తుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీడీఓ, ఇతర అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులతో కలిసి ఆయన మొక్కలు నాటి.. నీరు పోశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ కరోనా సమయంలో ఆక్సిజన్ ఎంత కొరత ఏర్పడిందో మనందరికీ తెలుసన్నారు. మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే.. ఎక్కడ చిన్న స్థలం ఉన్నా అక్కడ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. అదే సమయంలో మానవాళికి ప్రమాదకంగా మారిన ప్లాస్టిక్ ను కూడా పూర్తిగా నిషేదించాలన్నారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్లాస్టిక్ వ్యర్తాలు కనిపిస్తున్నాయని.. ఇది అత్యంత ప్రమాదకరం అన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేదించాల్సిన అవసరం ఉందన్నారు.



మరోవైపు ధర్మవరం మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో శ్రీరామ్ సమావేశమయ్యారు. ఇటీవల జరిగిన పనులు.. కొన్ని ఫిర్యాదులపై చర్చించారు. ఉపాధి హామీ ద్వారా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని.. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నా.. కూలీలకు పని కల్పించాలన్నా మీ పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. మీరు సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లో పనులు చేస్తే.. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. లేదంటే ఆ ఆరోపణలు ప్రభుత్వం మీద పడుతాయన్నారు. ఎక్కడ ఎలాంటి అక్రమాలు జరిగినా.. ఈ ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితి ఉండదని శ్రీరామ్ స్పష్టం చేశారు.....

# పచ్చదనం పరిరక్షణలో భాగస్వాములు కండి.

**-మొక్కలను నాటు తున్న బీజేపీ నాయకులు.**

**-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.**



ధర్మవరం రూరల్ : పచ్చదనం పరిరక్షణలో అందరు భాగస్వామ్యులు కావాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోది, సీఎం చంద్రబాబు నాయడు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపు గురువారం పట్టణంలో మొక్కలు నాటే ఉన్నాయి. ఈ మేరకు హరీశ్ బాబు మ ఎన్సిపల్ కమిషనర్ ప్రమోద ్కుమార్, నాయకులతో కలిసి పలు ప్రాంతాలలో మెక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించే శ్రీకారం చుట్టారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ....... ప్రదాని నరేంద్రమోదితన తల్లి పేరుతో ఓ మొక్క అనే పేరుతో దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతూ వచ్చింది. ఇందులో భాగంగా జూన్ 5 నుంచి ఆగస్టు 15వతేదీ వరకు ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల పేరుతో కనీసం ఒక మొక్క నునాటి దానిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యాంసన్, కేశవ, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, పట్టణ అధ్యక్షుడు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు సాకే ఓబులేసు, మైనార్టీ నాయకులు నబి రసూల్ పాల్గొన్నారు.

# చెట్లతోనే మానవళి మనుగడ

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**హరితాంధ్ర ప్రదేశ్ కోసం కోటి మొక్కలు నాటుతున్నాం**

**ఏపీలో 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం**

**నాటిన మొక్కల పరిరక్షణ బాధ్యత అందరిదీ...**

**చెట్లు తొలగిస్తే కఠిన చర్యలు : మంత్రి సవిత హెచ్చరిక**



విజయవాడ : చెట్లతోనే మానవళి మనుగడ సాధ్యమని, హరితాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం %ద% వన మహోత్సవం సందర్భంగా గురువారం పోరంకిలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పచ్చని చెట్టుతోనే మానవాళి మనుగడ సాధ్యమని స్పష్టంచేశారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి హరితాంధ్ర ప్రదేశ్ ఆవిష్కరణకు, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పచ్చదనం 30.5 శాతం ఉందన్నారు.ప్రతి ఏటా రాష్ట్రంలో పచ్చదనం 1.50 శాతం పెంచేలా సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారన్నారు. 2033 నాటికి 37 శాతం, 2047 నాటికి 50 శాతానికి పచ్చదనం పెంచేలా లక్ష్యంగా నిర్ణయించారన్నారు. నాటే ప్రతి మొక్కకూ జియో ట్యాగింగ్ చేస్తున్నట్లు వెల్లడించారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. అదే సమయంలో పచ్చదనం పెంపుదలకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

### చెట్లు తొలగిస్తే కఠిన చర్యలు

రోడ్డుకిరువైపులా, కాలువ గట్లపై ఉన్న చెట్లను తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపుదలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. పర్యావరణానికి నష్టం కలిగేలా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టంచేశారు. చెట్ల పెంపకం బాధ్యత అందరిదన్నారు. ప్రతి ఇంటి ముందు, శుభ కార్యానికీ మొక్కలు నాటేలా అందరూ ముందుకు రావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

### చెట్లు తొలగించిన జగన్

మనిషికి ప్రాణావాయువు అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడే చెట్ల పెంపకం కోసం సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధిక ప్రాధాన్య మిస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. 2014-19 సమయంలోనూ సీఎం చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. జగన్ అందుకు విరుద్ధంగా వ్యవహరించారన్నారు. ప్యాలెస్ దాటి పర్యటనకు వచ్చినప్పుడు గాల్లో తిరిగిన జగన్... రోడ్డుపై ఉండే చెట్లు తొలగించారని మంత్రి సవిత మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఛైర్మన్లు వీరంకి గురుమూర్తి, ఈశ్వర్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# వేరుశెనగ విత్తన పంపిణీ ప్రారంభం

**వేరుశెనగ విత్తనాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రాసెసింగ్ కేంద్రాల్లో వేరుశెనగ విత్తన**

**శుద్ధిని ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి**

**పంటల సాగులో రైతులకు అవసరమైన సలహాలు,**

**సూచనలను వ్యవసాయ అధికారులు అందజేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**విత్తనాలను నాణ్యత చూసి తీసుకోవాలి**

**జిల్లాకు ఎక్కువ వేరుశెనగ**

**విత్తనం వచ్చేలా చర్యలు తీసుకోవాలి**


**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

**ఆత్మకూరు మండలంలోని పంపనూరులో రైతులకు వేరుశెనగ విత్తనాలను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్,**

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత..**



అనంతపురం: ప్రభుత్వ సబ్సిడీతో అందజేస్తున్న వేరుశెనగ విత్తనాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. ఆత్మకూరు మండలంలోని పంపనూరు గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రం వద్ద గురువారం నిర్వహించిన వేరుశెనగ విత్తన పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వేరుశెనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని పంపనూరులో ఏర్పాటు చేసుకోవడం హర్షదాయకమన్నారు. జిల్లాకు ఈ సీజన్ కు సంబంధించి 50,592 క్వింటాళ్ల వేరుశెనగ విత్తనాన్ని కేటాయించడం జరిగిందన్నారు. గతేడాది 40 శాతం ఎక్కువగా వర్షం జిల్లాలో వచ్చిందని, సకాలంలో రాకపోయినా కురిసిన వర్షం వల్ల భూగర్భజలం పెరిగిందని, ఈ ఏడాది కూడా 40 శాతం ఎక్కువ వర్షం వస్తుందని శాస్త్రవేత్తలు చెప్పారని, సకాలంలో వర్షం రావాలని కోరుకుంటున్నామన్నారు. వ్యవసాయ శాఖ గురించి చాలా విలువైన సలహాలను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇస్తూ ఉంటారని, ఎమ్మెల్యే స్వతహాగా రైతు అని, పంటలు సాగు చేస్తూ ఉంటారని, వ్యవసాయంకు సంబంధించి వారు చాలా విలువైన సలహాలు, సూచనలు, మార్గదర్శనం ఇస్తూ ఉంటారని, వాటిని జిల్లా మొత్తం అమలు చేస్తామని, ఇందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. వేరుశెనగ లోడ్ గ్రామ స్థాయికి వచ్చినప్పుడు వ్యవసాయ అధికారులు తనిఖీ చేయాలన్నారు. జిల్లాలో 14 ప్రాసెసింగ్ కేంద్రాలు ఉండగా, వాటికి ప్రత్యేక అధికారులను నియమించాలని, విత్తన ప్రాసెసింగ్ ను ర్యాండంగా ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలన్నారు. గ్రామస్థాయిలో కూడా విత్తనాలను తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో విత్తన పంపిణీని అధికారులు పరిశీలించాలన్నారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాలలో కూడా పరిశీలన చేయడం జరుగుతుందని, వ్యవసాయ అధికారులు పంటల సాగు



చేసుకోవడంలో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందజేయాలన్నారు. వేరుశనగ విత్తనం 30 కేజీల బ్యాగును 0-0.5 ఎకరాల వరకు ఒకటి, 0.5-1 ఎకరం వరకు రెండు, 1.01 నుంచి ఆపైన ఉన్న ఎకరాలకు సంబంధించి మూడు బ్యాగులను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం జిల్లాలో రాబోయే ఖరీఫ్-2025 సీజన్‌లో 40 శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతోందని, విస్తీర్ణం ఆధారంగా గరిష్టంగా మూడు సంచులను పంపిణీ చేయాలని ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. 30 కేజీల ఒక బ్యాగ్ పూర్తి ధర 2,790 రూపాయలు కాగా, అందులో 1,116 రూపాయల సబ్సిడీ పోను రైతు 1,674 రూపాయల చెల్లించాల్సి ఉంటుందన్నారు. 30 కేజీల 2 బ్యాగ్ ల పూర్తి ధర 5,580 రూపాయలు కాగా, అందులో 2,232 రూపాయల సబ్సిడీ పోను రైతు 3,348 రూపాయల చెల్లించాల్సి ఉంటుందని, అలాగే 30 కేజీల 3 బ్యాగ్ ల పూర్తి ధర 8,370 రూపాయలు కాగా, అందులో 3,348 రూపాయల సబ్సిడీ పోను రైతు 5,022 రూపాయల చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఖరీఫ్ లో వర్షం వస్తే పంటలు వేయాలని రైతన్నలు వేయికన్నులతో ఎదురుచూస్తున్నారని, వేరుశనగ విత్తనాలను రైతులు బాగున్నాయా లేదా అని నాణ్యత చూసి తీసుకోవాలన్నారు. నాణ్యత బాగుంటే తీసుకోవాలని లేకపోతే వెనక్కి ఇవ్వాలన్నారు. జిల్లాకు 50,592 క్వింటాళ్ల వేరుశెనగ విత్తనాన్ని కేటాయించడం జరగగా, విత్తన కేటాయింపు తక్కువగా వచ్చిందని, ఇంకా విత్తనం కూడా అవసరం అవుతుందని, రైతులు కూడా విత్తనాలు అడుగుతున్నారని, ఎక్కువ కూడా విత్తనం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతేడాది కూడా జిల్లాకు విత్తనం తక్కువగా వచ్చిందని, ఇంకా ఎక్కువ విత్తనం కావాలని సంబంధిత మంత్రి గారిని కూడా అడగడం జరిగిందని, జిల్లా కలెక్టర్ కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన ఎక్కువ విత్తనం వచ్చేలా చూడాలని కోరారు. లోటు లేకుండా రైతులకు అవసరమైన విత్తనాన్ని పంపిణీ చేయాలన్నారు. విత్తనాలు పక్కదారి పట్టకుండా చూడాలని, ఎవరికైతే ఉపయోగపడుతుంతో ఆ రైతులు మాత్రమే వేరుశనగను తీసుకోవాలన్నారు. అవసరం లేకుండా విత్తనం తీసుకొని పక్కన అమ్ముకునేలా చేసుకోరాదని సూచించారు. అనంతరం రైతులకు వేరుశనగ విత్తనాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, ఎస్డీసి రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏడీఏ రవి, ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు, ఏవోలు సోమశేఖర్, శ్రీవాణి, రాకేష్, శశికళ,పాల్గొన్నారు.

# వేరుసెనగ విత్తనం నాణ్యతగా ఉంటేనే తీసుకోండి

**వేరుసెనగ పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవు**

**వేరుసెనగ విత్తన పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**పంపనూరులో వేరుసెనగ విత్తన పంపిణీని**

**కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన సునీత**

**ఎమ్మెల్యే సునీత వ్యవసాయ పరంగా ఎన్నో విలువైన**

**సూచనలు ఇస్తుంటారు.. కలెక్టర్**

**వేరుసెనగ పంపిణీ, ప్రాసెసింగ్ పై నిరంతరం**

**పర్యవేక్షణ ఉండాలన్న కలెక్టర్**

**పలు అంశాలపై కలెక్టర్ కు వినతి పత్రం**

**అందజేసిన ఎమ్మెల్యే సునీత**



రాప్తాడు : ప్రభుత్వం పంపిణీ చేస్తున్న వేరుసెనగ విత్తనం నాణ్యతను ఒకటికి రెండు సార్లు పరిశీలించి తీసుకోవాలని.. ఎక్కడైనా నాణ్యత లోపిస్తే వెంటనే వెనక్కు ఇవ్వాలని రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఆత్మకూరు మండలం, పంపనూరు రైతుసేవా కేంద్రంలో రైతులకు విత్తన వేరుశెనగ పంపిణీని ఆమె జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ, రెవెన్యూశాఖల అధికారులతో పాటు రైతులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. రైతులకు ఎమ్మెల్యే సునీత, కలెక్టర్ చేతుల మీదుగా విత్తనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇటీవల చెన్నేకొత్తపల్లిలో వేరుసెనగ విత్తనం గోదాంని పరిశీలించినప్పుడు.. ఒకే బస్తాలో ఐదారు రకాలు కలిసి ఉందని.. ఆలోడ్ వెంటనే వెనక్కు పంపినట్టు చెప్పారు. రైతులు కూడా నాణ్యత చూసుకుని తీసుకోవాలని.. ఈ విషయంలో ఎక్కడా రాజీపడవద్దని సూచించారు. జిల్లాకు ఇప్పటి వరకు 50వేల క్వింటాళ్లు మాత్రమే వచ్చిందని.. రైతుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో విత్తనం త్వరగా తెప్పించాలని కలెక్టర్ ను కోరారు. అలాగే వేరుసెనగ సాగు చేసే రైతులు మాత్రమే విత్తనం తీసుకోవాలని.. దానిని బయట మార్కెట్లో విక్రయించాలని చూడవద్దన్నారు. ప్రభుత్వం ఎంతో ఖర్చు భరిస్తూ సబ్సిడీ పై విత్తనం అందిస్తోందని.. ఇలాంటి సమయంలో దీనిని పక్కదారి పట్టిస్తే.. కఠిన చర్యలు తప్పవన్నారు. మరోవైపు పలు అంశాల పై జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే సునీత వినతి పత్రం అందజేశారు. ఆత్మకూరు మండలంలో తోపుదుర్తి రిజర్వాయర్ కోసం 700ఎకరాల భూసేకరణ చేయాలని గతంలో ప్రయత్నం చేశారని.. కానీ అక్కడ రిజర్వాయర్ నిర్మించలేదన్నారు. ఆ రైతులకు బ్యాంకుల్లో లోన్ల విషయంలో బ్యాంకర్లు పెండింగ్ లో ఉంచారన్నారు. రైతులు సాగులో ఉన్న నేపథ్యంలో రుణాలు రెన్యూవల్, కొత్త రుణాలు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు.

### విత్తన పంపిణీపై నిరంతరం పర్యవేక్షణ, నిఘా ఉండాలి.. జిల్లా కలెక్టర్



ప్రస్తుతం వేరుసెనగ విత్తన పంపిణీ జరుగుతున్న నేపథ్యంలో వ్యవసాయశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సూచించారు. గత ఏడాది 40శాతం అధికంగా వర్షం వచ్చినా.. సకాలంలో రాకపోవడం వలన రైతులు నష్టపోయారన్నారు. ఈ ఏడాది కూడా 40శాతం అధికంగా వర్షం ఉంటుందని శాస్త్రవేత్తలు సూచించారని.. అయితే సకాలంలో వర్షాలు వస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత స్వతహాగా రైతు కావడం వలన తనకు ఎప్పుడూ వ్యవసాయ పరంగా చాలా విలువైన సూచనలు, సలహాలు ఇస్తుంటారని.. ఇవి తనకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. వీటిని ఒక్కోసారి జిల్లా అంతటా అమలు చేస్తుంటామన్నారు. ఇలాంటి విలువైన సలహాలు ఇస్తున్న ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు చెబుతున్నట్టు కలెక్టర్ తెలిపారు. వేరుసెనగ పంపిణీపై కూడా ఎమ్మెల్యే ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. జిల్లాలో వేరుసెనగ విత్తన నాణ్యతగా నిఘా, పర్యవేక్షణ ఉండాలన్నారు. జిల్లాలో 14చోట్ల ప్రాసెసింగ్ సెంటర్లు ఉన్న నేపథ్యంలో వ్యవసాయశాఖ అధికారులు తరచూ వీటిని పరిశీలించాలన్నారు. గ్రామ స్థాయిలో కూడా వ్యవసాయశాఖ సిబ్బంది విత్తనం పరిశీలించిన తర్వాతనే తీసుకోవాలన్నారు. విత్తన పంపిణీకి వారం పది రోజుల ముందు నుంచి ముమ్మరంగా తనిఖీలు ఉండాలన్నారు. రైతులకు కూడా ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ సూచించారు...

# కరోనా పై అప్రమత్తంగా ఉండండి..

# ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం

అనంతపురం తొలి కేసు నమోదు కావడంతో అంతటా అప్రమత్తం

వైద్య, మున్సిపల్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే

ప్రజలకు అవగాహన కల్పించాలని సూచన

కరోనా పై ఆందోళన అవసరం లేదు.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే




అనంతపురం : అనంతపురం నగరంలో తొలి కరోనా కేసు నమోదు కావడంతో వైద్య, మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. తొలి కేసు నమోదైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎంహెచ్ఓ డాక్టర్ ఈ.బి.దేవి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్, మున్సిపల్ కమిషనర్ బాలాస్వామితో పాటు ఫోన్ లో మాట్లాడారు. కరోనా పై నగరంలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరంలో ఎక్కడా అపరిశుభ్రవాతావరణ ఉండకూడదని.. డ్రైన్లు శుభ్రంగా ఉండాలన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం శానటరీ సిబ్బంది కాలనీల్లో పర్యటించాలన్నారు. కాల్వల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. అలాగే డీఎంహెచ్ఓ, సూపరింటెండెంట్ లు కరోనా పై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కరోనా బాధితురాలి కాంటాక్టులను గుర్తించి.. తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. ముందుగా ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో కరోనా వార్డులు, అందులో అన్ని సౌకర్యాలు, మందులు సిద్ధంగా ఉంచాలన్నారు. ఎవైనా అవసరం అయితే వెంటనే ఇండెంట్ పెట్టాలని.. తాను కూడా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, మంత్రితో మాట్లాడుతానన్నారు. ప్రజలు కరోనా విషయంలో ఆందోళన చెందవద్దని అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# మహిళలకు ఆర్థిక స్వాలంబన కల్పించే ఉపాధి అవకాశాలు!!

–సబ్ కే సాత్... సబ్ కా వికాస్... సబ్ కా విశ్వాస్... సబ్ కా ప్రయాస్ కార్యక్రమం.

–ధర్మవరం పట్టణంలో ఈకో-ఫ్రెండ్లీ ఉత్పత్తుల యూనిట్ ప్రారంభం.

–సబ్‌కే సాత్ సబ్‌కా వికాస్ లక్ష్యంగా మహిళల ఆధ్వర్యంలో పర్యావరణ యూనిట్.

–పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.



ధర్మవరం రూరల్ : ధర్మవరం పట్టణంలోని దుర్గమ్మ గుడి సమీపంలో మహిళల సాధికారతను ప్రోత్సహిస్తూ, పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా బీజేపీ నాయకురాలు డి. ఎం .భాను, మణి, మరియు నారాయణమ్మ మిత్రబృందం కలిసి ప్రారంభించిన ఒక ప్రత్యేక పర్యావరణహిత ఉత్పత్తుల యూనిట్ గురువారం ప్రారంభమైంది. ఈ యూనిట్ ద్వారా జ్యూట్ బ్యాగులు, వక్కాకు ప్లేట్లు మరియు కప్పులు వంటి పాలిథీన్ కవర్లకు ప్రత్యామ్నాయమైన ఉత్పత్తులను తయారు చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని ధర్మవరం మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ మరియు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి నియమించిన నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ..... ఈ యూనిట్ ద్వారా ఒకవైపు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటుగా నిలుస్తూనే, మరోవైపు స్థానిక మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేలా ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇది బీజేపీ సూత్రాలైన సబ్‌కే సాత్... సబ్‌కా వికాస్ .... సబ్‌కా విశ్వాస్ .... సబ్‌కా ప్రయాస్ కు సమర్పితమైన కార్యక్రమం అని పేర్కొన్నారు. ఈ యూనిట్‌లో ఉపాధి పొందే మహిళలు తమ జీవితాల్లో ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఇది ఒక మైలురాయి కావడం గర్వకారణమని మునిసిపల్ కమిషనర్ తెలిపారు.

# యువ మహిళ హాకీ జట్టు జిల్లాకు గర్వకారణం!!

–హాకీ లో విజయం వరించాలి! రాష్ట్రానికి... జిల్లాకు ప్రతిష్ట తేవాలి!!

–జూనియర్ ఉమెన్ హాకీ ఛాంపియన్‌షిప్ - 2025లో పాల్గొననున్న అనంతపురం జిల్లా జట్టుకు హరీష్ బాబు శుభాకాంక్షలు.

–యువ మహిళా హాకీ జట్టు మన జిల్లాకు గర్వ కారణం.

–మీ పట్టుదల, కృషి ఫలితంగా విజయం వరించాలి!

–హాకీ క్రీడాకారులకు సన్మానం చేసిన హరీష్ బాబు.



ధర్మవరం : ఈనెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు భీమవరం పట్టణంలో జరగబోయే జూనియర్ ఉమెన్ హాకీ ఛాంపియన్‌షిప్ - 2025 రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు ఎంపికైన అనంతపురం జిల్లా మహిళా హాకీ జట్టుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జట్టులోని క్రీడాకారులను ప్రత్యేకంగా సన్మానించి, శాలువాలు కప్పి గౌరవించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ..... అనంతపురం జిల్లా నుండి రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించబోతున్న యువ మహిళల హాకీ జట్టు నిజంగా మా జిల్లాకు గర్వకారణం. మీరు సాధించిన ఈ అవకాశం మీ పట్టుదల, కృషి ఫలితంగా లభించింది. క్రీడా రంగంలో మీ విజయంతో పాటు, రాష్ట్రానికి ప్రతిష్ట తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, ఈ జిల్లాలో మరింత హాకీ అభివృద్ధి చెందేందుకు అవసరమైన ప్రోత్సాహం, సదుపాయాల కోసం మా తరపున ప్రయత్నిస్తాం. కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో యువ క్రీడాకారులకు మరింత అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

# ఇది కదా కావాల్సింది.. భారీగా తగ్గిన బంగారం ధరలు.. హైదరాబాద్, విజయవాడలో తులం ఎంత ఉందంటే..

లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. గత నెల తులం బంగారం లక్షదాటేసింది. అయితే చూస్తుండగానే బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. స్టాక్‌మార్కెట్ల జోరుతో దిగివవస్తోంది బంగారం ధర. ఆల్‌టైమ్ హై నుంచి దాదాపు 7వేల రూపాయల మేర పసిడి ధర తగ్గింది. ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. మంగళవారం తులం బంగారంపై రూ.500 మేర ధర తగ్గింది. 22 క్యారెట్ల బంగారం పదిగ్రాములపై రూ.450, 24 క్యారెట్లపై రూ.490 మేర ధర తగ్గింది. వెండి కిలోపై రూ.1000 మేర ధర తగ్గింది.

**ప్రస్తుతం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే**

హైదరాబాద్ 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 87,100లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,08,000లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 87,100, 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,08,000లుగా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,250, 24 క్యారెట్ల ధర రూ.95,170 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల ధర రూ.95,020 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల రేటు రూ.95,020 గా ఉంది.

# ఘనంగా ఎన్డీఏ విజయోత్సవం.

–ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటుక్క ఏడాది పూర్తైన సందర్భంగా

ధర్మవరంలో ఎన్డీఏ కార్యాలయం వద్ద

విజయోత్సవలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

–సత్యకుమార్ నాయకత్వంలో ధర్మవరం అభివృద్ధి బాటలో.

–ప్రజలతో మొదలైన శాసనమూ అభివృద్ధితో సాగుతున్న నడక.

వైసీపీ పాలనకు ముగింపు.

ఎన్డీఏ పాలనకు ప్రజల మద్దతు.

–మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు



ధర్మవరం రూరల్,: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ధర్మవరం పట్టణంలో ఎన్డీఏ కార్యాలయం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు మాట్లాడుతూ.......జూన్ 4, 2024 %-% ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చారిత్రాత్మక మలుపు. రాష్ట్ర ప్రజలు గత ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనకు చెక్ పెట్టి, వికాస నిశ్శబ్ద విప్లవానికి ఓటు వేశారు. ముఖ్యంగా ధర్మవరం ప్రజలు, భారతీయ జనతా పార్టీకి, మన నాయకుడు మాన్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి అపారమైన మద్దతు తెలపడం గర్వకారణం. గత ఒక సంవత్సరంగా ఎన్డీఏ కూటమి పాలనలో ధర్మవరం పట్టణానికి కొత్త ఒరవడి వచ్చింది. ఆరోగ్యశాఖ, విద్యుత్, రోడ్లు, తాగునీరు, యువత ఉపాధి వంటి అనేక రంగాల్లో సత్యకుమార్ యాదవ్ సారధ్యంలో ప్రగతిశీలమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఇది ప్రజల విశ్వాసానికి ప్రతిబింబం. గత పాలనలో కనిపించని జవాబుదారీశీలత, పారదర్శకత, ప్రతిస్పందన %-% ఇవన్నీ ఇప్పుడు ప్రజలు స్పష్టంగా అనుభవించగలుగుతున్నారని పేర్కొన్నారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో బిజెపి మండలాల అధ్యక్షులు, బీజేపీ ప్రధాన నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా, యువమోర్చా సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు. రాష్ట్రం మొత్తంలో ఎన్డీఏ ప్రభుత్వం విజయోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో, ధర్మవరం ప్రజలు ఎంతో ఉత్సాహంగా, బీజేపీ విజయ గాధను సెలబ్రేట్ చేసుకున్నారు.

# గ్యాస్ సిలిండర్ సబ్సిడీ డబ్బులు అకౌంట్లోకి రాలేదా..? అసలు కారణం ఇదే!



ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. అందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'దీపం' పథకం ఒకటి. ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లపై రాయితీ డబ్బులు జమ అవుతాయి. అయితే, కొందరు లబ్ధిదారుల ఖాతాల్లో ఈ డబ్బులు సకాలంలో పడటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. అసలు ఈ ఆలస్యానికి కారణం ఏమిటి? ప్రభుత్వం ఈ సమస్యపై ఎలాంటి వివరణ ఇస్తోంది? మీ రాయితీ సొమ్ము ఎందుకు జమ కాలేదో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'దీపం' పథకం కింద గ్యాస్ సిలిండర్లపై రాయితీ డబ్బులు విడుదల చేస్తోంది. అయితే, కొంతమంది లబ్ధిదారులకు ఈ డబ్బులు సకాలంలో జమ కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఆలస్యానికి గల కారణాలను, ప్రభుత్వం నుంచి అందిన వివరణను పరిశీలిద్దాం.

**ఆలస్యానికి ప్రధాన కారణాలు:**

సాంకేతిక సమస్యలు: ప్రభుత్వం చెబుతున్న దాని ప్రకారం, లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కావడంలో సాంకేతిక లోపాలు ప్రధాన కారణం. ముఖ్యంగా రెండో విడత సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులు విడుదల చేయడంలో ఇవి తలెత్తాయి. ఆధార్ లింక్, పూర్తి కాకపోవడం: మీ ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాకు లింక్ చేయకపోవడం లేదా ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్ల కూడా డబ్బులు జమ కావడంలో జాప్యం జరుగుతుంది.

**ప్రభుత్వం హామీ ఏమిటి?**

అధికారులు చెబుతున్న దాని ప్రకారం, తొలి విడతలో డబ్బులు పొందిన వారందరికీ రెండో విడత రాయితీ డబ్బులు తప్పకుండా అందుతాయి. సాంకేతిక సమస్యల కారణంగానే ఈ నిధుల విడుదల ఆలస్యమైందని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని, డబ్బులు ఖాతాల్లో జమ అవుతాయని వారు స్పష్టం చేస్తున్నారు.

**తీసుకోవాల్సిన చర్యలు:**

గతంలో డబ్బులు రాని లబ్ధిదారులు, లేదా ప్రస్తుతం ఆలస్యమవుతున్నవారు తమ బ్యాంకు ఖాతాను ఆధార్‌తో లింక్ చేయించుకోవాలని, అలాగే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు. కాబట్టి, మీ ఖాతాలో గ్యాస్ రాయితీ డబ్బులు జమ కాకపోయినా కంగారు పడాల్సిన అవసరం లేదు అని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. సాంకేతిక సమస్యలు పరిష్కారమై, అర్హులైన ప్రతి ఒక్కరికీ డబ్బులు అందుతాయని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులను ఒకేసారి చెల్లించే అంశంపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# ఈ బుల్లి ఎస్‌యూవీలు భలే బాగున్నాయ్.. దాదాపు ఒకే ఫీచర్లతో రెండు కార్లు

మన దేశంలోని కార్ల మార్కెట్ లో వివిధ కంపెనీల మధ్య పోటీ నెలకొంది. ప్రజల అవసరాలు, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా వివిధ మోడళ్ల వాహనాలు తయారవుతున్నాయి. నేటి కాలంలో మధ్యతరగతి ప్రజలు కూడా కార్లను వినియోగిస్తున్నారు. వారి ఆదాయ స్థాయికి అనుగుణంగా అందుబాటు ధరల్లో లభించడమే దీనికి కారణం. పెట్రోలు, డీజిల్, సీఎన్జీ, ఎలక్ట్రిక్.. ఇలా అనేక విభాగాల్లో కార్లు సందడి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయగలిగే కార్లలో సిట్రోయెన్ సీ3, టాటా పంచ్ ముందుంటాయి. సీఎన్జీ విభాగంలో కూడా వీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. వీటి మధ్య తేడాలు, ధర, ఇతర ప్రత్యేకతలను ఇప్పుడు తెలుసుకుందాం ఫ్రెంచ్ కంపెనీ నుంచి విడుదలైన సిట్రోయన్ సీ3 కారును మన దేశ మార్కెట్ కు అనుగుణంగా తయారు చేశారు. దీన్ని ఇటీవల సీఎన్జీ పవర్ ట్రెయిన్ ఎంపికతో ఆధునీకరించారు. అయితే సీఎన్జీ కిట్లను డీలర్ స్థాయిలో ఇన్ స్టాల్ చేస్తారు. మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న మారుతీ బాలెనో, ఇతర ప్రీమియం హ్యాచ్ బ్యాక్ లకు సిట్రోయెన్ సీ3 పోటీగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా టాటా పంచ్ తో ప్రధాన పోటీ ఉంటుంది. ఎందుకంటే ఇవి రెండింటినీ బేబీ ఎస్ యూవీలుగా భావించవచ్చు. స్టైల్, పవర్ ట్రెయిన్, ఇతర లక్షణాలలో ఒకే విధంగా కనిపిస్తాయి.

**ధరజి**

సిట్రోయెన్ సీ3 కారు రూ.6.23 లక్షల(ఎక్స్ షోరూమ్)కు అందుబాటులోకి వచ్చింది. అదనంగా మరో రూ.93 వేలు చెల్లించి సీఎన్జీ కిట్ ను ఏర్పాటు చేసుకోవచ్చు. 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ కలిగిన లైవ్, ఫీల్, ఫీల్ (ఓ), ఫైన్ వేరియంట్ల కోసం ప్రత్యేకంగా ఈ కిట్లను తయారు చేశారు.

టాటా పంచ్ ఐసీఎన్జీ కారు ధర రూ.7.30 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది.

**ప్రత్యేకతలుజి**

సిట్రోయెన్ సీ3 కారులో 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దీనికి ఐదు స్పీడ్ గేర్ బాక్స్ జత చేశారు. ఇంజిన్ నుంచి రూ.81 బీహెచ్ పీ, 115 ఎన్ ఎం టార్కు విడుదల అవుతుంది. ఇక సీఎన్ జీ ఎంపికతో వాస్తవ అవుట్ పుట్ ను కంపెనీ తెలపలేదు. అయితే ఫ్యాక్టరీ పరీక్షించిన కిట్లు 28.1 కిలోమీటర్ల వరకూ మైలేజీ ఇస్తాయని చెబుతున్నారు. టాటా పంచ్ లో 1.2 లీటర్ల మూడు సిలిండర్ల ఇంజిన్ ఏర్పాటు చేశారు. పెట్రోలుతో నడిచేటప్పుడు 84.82 బీహెచ్ పీ శక్తి, 113 ఎన్ఎం టార్కును ఉత్పత్తి చేస్తుంది. సీఎన్ జీలో వాడినప్పుడు అవుట్ పుట్ 72.39 బీహెచ్పీ, టార్క్ 103 ఎన్ఎంకి తగ్గుతుంది. 5 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్, లేదా 5 స్పీడ్ ఏఎంటీకి ఇంజిన్ ను జత చేశారు. టాటా పంచ్ ప్యూర్ ఐసీఎన్ జీ సుమారు 26.99 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది.




**తక్కువ ఖర్చు**

సాధారణంగా పెట్రోలు, డీజిల్ తో కార్లు నడుస్తాయి. ఇటీవల ఎలక్ట్రిక్ కార్లకు కూడా డిమాండ్ పెరిగింది. అయితే పెట్రోలు, డీజిల్ ధరలు మండిపోతుండడంతో మధ్యతరగతి ప్రజలకు కారు నిర్వహణ భారంగా మారింది. ఈ నేపథ్యంలో సీఎన్ జీ వాహనాలు మంచి ప్రత్యామ్నాయంగా మారాయి. పెట్రోలు, డీజిల్ తో పోల్చితే సీఎన్ జీ ఖర్చు తక్కువ. అలాగే ఎక్కువ మైలేజీని అందిస్తాయి. పర్యావరణానికి కూడా ఏమాత్రం నష్టం కలిగించవు. ఈ నేపథ్యంలో సీఎన్ జీ వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఇష్టపడుతున్నారు.

# కొండ ప్రాంతాలకు కారులో వెళుతున్నారా..? ఈ చిట్కాలు పాటించడం మస్ట్..!



వివిధ ప్రాంతాలలో పర్యటించి, అక్కడి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించడానికి చాలా మంది ఇష్టపడతారు. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి కారులో దూర ప్రాంతాలకు వెళ్లాలని కోరుకుంటారు. నేటి ఆధునిక జీవిన విధానంలో ఒత్తిడి నుంచి ఉపశమనానికి ఇలాంటి యాత్రలు ఎంతో ఉపయోగపడతాయి. సాధారణంగా ఎత్తయిన ప్రదేశాలు, కొండలు, గుట్టలు, మెలికలు తిరిగే రహదారులపై ప్రయాణం చాలా బాగుంటుంది. అయితే మైదానాల్లో కారును నడపటానికి, కొండల్లో డ్రైవింగ్ చేయడానికి మధ్య చాలా తేడా ఉంటుంది. కొండల్లో కారు నడిపేటప్పుడు కొన్ని సవాళ్లు ఎదురవుతాయి. వాటితో అప్రమత్తంగా ఉండకపోతే పెను ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకుందాం.

**లైట్లు, హారన్**

కొండల్లో కారులో నడిపేటప్పుడు హారన్, హెడ్ లైట్లు తప్పనిసరిగా వినియోగించాలి. ముఖ్యంగా హెయిర్ పిన్ బెండ్, బ్లైండ్ కర్వ్ సమీపించేటప్పుడు హారన్ కొట్టాలి. దాని వల్ల ఎదురుగా వచ్చే ఇతర వాహనాలను అప్రమత్తం చేయవచ్చు. అలాగే కొండల్లో పొగమంచు ఎక్కువగా ఉండడం వల్ల దారి స్పష్టంగా కనిపించదు. ఈ సమయంలో హెడ్ లైట్లు, ఫాగ్ లైట్లు వేయడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలతో ఎలాంటి ఇబ్బంది ఉండదు.

**ఒత్తిడి**

మీరు చిన్నకారు, లేదా పాత కారులో వెళుతున్నప్పుడు ఇంజిన్ పై ఎక్కువ ఒత్తిడి పెంచకూడదు. ఓవర్ లోడుతో ప్రయాణించడం వల్ల కూడా ఇబ్బంది కలుగుతుంది. ఇంజిన్ నుంచి బ్యాటరీకి శక్తి వస్తుంది. కారులో బ్యాటరీ ద్వారా పనిచేసే ఉపకరణాలను వినియోగించడం వల్ల బ్యాటరీపై, చివరకు ఇంజిన్ పై ఒత్తిడి పడుతుంది. ఇలాంటి సమయంలో కారులోని ఏసీని ఆఫ్ చేయడం మంచిది.

**బంగారం ప్రియులకు షాక్.. మళ్లీ పెరుగుతున్న ధరలు.. తులం ఎంత ఉందంటే**

**ఓవర్ టేక్**

కొండలు, ఎత్తయిన ప్రదేశాల్లో రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు ముందు వాహనాలను ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నించకూడదు. దానివల్ల ఎదుట వచ్చే వాహనాలతో పాటు మీకు కూడా ప్రమాదం జరగొచ్చు. కొండలపై ఎత్తయిన రోడ్లకు పక్కనే లోతయిన ప్రదేశాలు ఉంటాయి. ముందు వాహనాన్ని ఓవర్ టేక్ సమయంలో ఏమాత్రం తేడా వచ్చినా పల్లపు ప్రాంతాల్లోకి కారు బోల్తా పడే ప్రమాదం ఉంది.

**గేర్ల వినియోగం**


కారును డ్రైవింగ్ చేసేటప్పుడు గేర్లను సక్రమంగా వినియోగించడం చాలా అవసరం. లేకపోతే నియంత్రణ చాలా కష్టమవుతుంది. ఉదాహరణకు మొదటి గేర్ లో ఎత్తుకు వెళితే, అదే గేర్ లో పల్లపు ప్రాంతానికి రావాలి.

**ఇంజిన్ బ్రేకింగ్**


కొండలపై ఎత్తయిన ప్రాంతాల నుంచి కిందకు వెళ్లినప్పుడు ఇంజిన్ బ్రేకింగ్ ఇంజిన్ బ్రేకింగ్ వినియోగించడం ఉపయోగంగా ఉంటుంది. బ్రేక్ పెడల్ వాడితే బ్రేక్ ప్యాడ్లు త్వరగా వేడెక్కుతాయి. దీని వల్ల ఒక్కోసారి బ్రేకులు పనిచేయకపోవచ్చు. ఇంజిన్ బ్రేకింగ్ వల్ల అలాంటి ఇబ్బందులు ఉండవు.

# భారీ తగ్గింపు ధరకే బెస్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్..అసలైన ఆఫర్ ఇదే.!

ప్రస్తుతం మన దేశంలో ఎలక్ట్రిక్ స్కూటర్ల హవా నడుస్తోంది. ఎక్కడ చూసినా ఇ- స్కూటర్లు, ఇ- బైక్‌లు పరుగులు పెడుతున్నాయి. పల్లెల నుంచి పట్టణాల వరకూ వీటి వినియోగం పెరిగింది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ప్రముఖ కంపెనీలన్నీ ఇ-విభాగంలో ద్విచక్ర వాహనాలను విడుదల చేస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈవీ స్కూటర్స్‌లో అనేక ఫీచర్లను ప్రవేశపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో టీవీఎస్ కూడా తన ఎలక్ట్రిక్ వాహనాలను విస్తరించుకుంటూ పోతోంది. మార్కెట్‌లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోవడానికి కృషి చేస్తోంది. ముఖ్యంగా తన ఐక్యూబ్ పోర్టుపోలియోను విస్తరించుకుంటూ పోతోంది. దానిలో కొత్త వేరియంట్లను విడుదల చేస్తోంది. అలాగే ధరలను తగ్గించి కొనుగోలుదారులకు మరింత అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రయాణ అవసరాల కోసం ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కొనుగోలు చేయాలనుకుంటున్నారా, అందుబాటు ధరలో ఉండే స్కూటర్ కోసం ఎదురు చూస్తున్నారా, ఏమైనా తగ్గింపు లభిస్తే బాగుంటుందని భావిస్తున్నారా.. అయితే మీ నిరీక్షణకు తెర దింపేయ్యండి. వెంటనే స్కూటర్ కొనుగోలుకు ముహూర్తం పెట్టేసుకోండి. ఎందుకంటే ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ తన ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్లపై భారీ తగ్గింపును ప్రకటించింది. అత్యంత తక్కువ ధరకు బెస్ట్ బ్రాండ్ ఈవీ కొనుగోలు చేయాలనుకునేవారికి ఇదే మంచి అవకాశం. ఈ నేపథ్యంలో ఐక్యూబ్‌పై అందిస్తున్న తగ్గింపు ధరలను తెలుసుకుందాం. టీవీఎస్ ఐక్యూబ్ స్కూటర్‌కు మన దేశంలో మంచి డిమాండ్ ఉంది. ప్రముఖ బ్రాండ్ కావడంతో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఐదు వేర్వేరు ట్రిమ్ లెవెల్స్‌లో అందుబాటులో ఉంది. 2.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ తో వచ్చే స్కూటర్‌ను బేసిక్ వేరియంట్ అంటారు. అయితే దీని ధరలో కంపెనీ ఎలాంటి మార్పు చేయలేదు. 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తున్న ఐక్యూబ్ ఐ వేరియంట్ ధర రూ.1.56 లక్షల నుంచి రూ.1.40 లక్షలకు తగ్గింది. 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ కలిగిన ఐక్యూబ్ ఎస్‌టీ వేరియంట్ రూ.1.50 లక్షలకు అందుబాటులోకి వచ్చింది. గతంలో రూ.1.65 లక్షలు ఉండేది. ఐక్యూబ్ ఎస్‌టీ (5.3 కేడబ్ల్యూహెచ్) వేరియంట్ బ్యాటరీ సామర్థ్యం పెరిగింది. గతంలో 5.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఉండేది. అలాగే ధర రూ.1.85 లక్షల నుంచి రూ.1.59 లక్షలకు తగ్గింది. సింగిల్ చార్జింగ్‌పై సుమారు 212 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. పైన తెలిపినవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలు. ఎలక్ట్రిక్ వెహికల్స్‌పై రాష్ట్ర ప్రభుత్వాల ఇచ్చే సబ్సిడీ కారణంగా వివిధ నగరాల్లో ధరలు మారే అవకాశం ఉంది.



## మార్కెట్ కుప్పకూలడం ఖాయం.. వాటిపైనే పెట్టుబడి పెట్టడండి! రాబర్ట్ కియోసాకి వార్నింగ్



రచయిత రాబర్ట్ కియోసాకి ఈ వేసవిలో "చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్" సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. స్టాక్‌లు, బాండ్లకు బదులుగా బంగారం, వెండి, బిట్‌కాయిన్ వంటి ప్రత్యామ్నాయ ఆస్తులలో పెట్టుబడి పెట్టాలని సూచించారు. సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థ నుండి దూరంగా ఉండి, స్వావలంబన పొందడంపై ఆయన దృష్టి సారించారు. అత్యధికంగా అమ్ముడైన వ్యక్తిగత ఫైనాన్స్ పుస్తకం రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి "చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్" ఈ వేసవిలో ప్రారంభమవుతుందని హెచ్చరించారు. పెట్టుబడిదారులను స్టాక్‌లు, బాండ్ల నుండి బయటకు వెళ్లి బంగారం , వెండి, బిట్‌కాయిన్ వంటి ప్రత్యామ్నాయ ఆస్తులల్లో పెట్టుబడి పెట్టుకోవాలని కోరారు. ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ.. "నేను హెచ్చరించలేదని చెప్పకండి. నా పుస్తకం రిచ్ డాడ్స్ ప్రాఫసీ (2013)లో ఊహించినట్లుగా చరిత్రలో అతిపెద్ద క్రాష్ రాబోతోంది. క్రాష్ సమయం ఇప్పుడు, ఈ వేసవి అంతా ఉంటుందని నేను భయపడుతున్నాను." "స్టాక్, బాండ్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు లక్షలాది మంది, ముఖ్యంగా నా తరం బూమర్లు తుడిచిపెట్టుకుపోతారు" అని కియోసాకి హెచ్చరించారు. అదే సమయంలో "ముందుకు సాగే లక్షలాది మంది చాలా ధనవంతులు కావచ్చు, మీకు తెలిసినట్లుగా.. మీరు చాలా ధనవంతులు అయ్యే వారిలో ఒకరిగా ఉండాలని నేను కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. ఈ తిరోగమనం ఈక్విటీలు, బాండ్లకే పరిమితం కాదని కియోసాకి అన్నారు. "ఈ వేసవిలో, స్టాక్, బాండ్, రియల్ ఎస్టేట్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు%ౌ% బిలియన్ల మంది బంగారం, వెండి, బిట్‌కాయిన్‌ల వైపు చూస్తారు" అని ఆయన రాశారు. కాగితపు పెట్టుబడుల కంటే భౌతిక ఆస్తులకే తన ప్రాధాన్యతను పునరుద్ఘాటిస్తూ.. రేపు నేను నా స్థానిక బంగారం, వెండి డీలర్ వద్దకు వెళ్లి నిజమైన వెండిని కొనుగోలు చేస్తానని అన్నారు. కియోసాకి తన అనుచరులను తక్షణ చర్య తీసుకోవాలని కోరారు. "వెండి ధర ఔన్సుకు దాదాపు 35 డాలర్లుగా ఉంది, అంటే ప్రపంచంలో ఎక్కడైనా దాదాపు ప్రతి ఒక్కరూ.. ధనవంతులు అయ్యే అవకాశం ఉంది.. లక్షలాది మంది పేదలు అవుతారు." "రేపు మీరు ఏమి చేయబోతున్నారు.. ధనవంతులు అవుతారా లేదా పేదవారు అవుతారా? దయచేసి ధనవంతులు కావడానికి ఎంచుకోండి. జాగ్రత్తగా ఉండండి." అని అన్నారు. సాంప్రదాయ ఆర్థిక వ్యూహాల నుండి దూరంగా ఉండాలని పిలుపునిస్తూ, ఆస్తుల సేకరణ వ్యవస్థాపకత ద్వారా వ్యక్తులు స్వావలంబన పొందాలని ఆయన కోరారు.

## ఓర్నాయనో.. మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంత ఉందంటే



ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి.. ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. ఈ క్రమంలోనే.. తాజాగా బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి.. జూన్ 05 2025 గురువారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 99,180 ఉండగా.. 22 క్యారెట్ల ధర 90,910 గా ఉంది. 10గ్రాముల గోల్డ్ ధరపై రూ.10 మేర పెరిగింది. వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,02,100లుగా ఉంది.

### ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,180గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,13,100లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,180 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.90,910లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,13,100 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,330, 22 క్యారెట్ల ధర రూ.91,060 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,02,100లుగా ఉంది.


ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,13,100లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100 లుగా ఉంది.

ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు.. ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## ప్రయాణికులకు ఆ బీమాతో ఎంతో ధీమా.. టూర్స్ వెళ్లే వారికి ఎంతో భరోసా



ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో ప్రయాణ సమయాన్ని తగ్గించుకునేందుకు చాలా మంది విమాన ప్రయాణాన్ని ఇష్టపడుతున్నారు. అయితే అనుకోని సందర్భాల్లో ఈ ప్రయాణాల్లో చాలా ప్రహసనానికి గురికావాల్సి ఉంటుంది. కానీ విమాన టిక్కెట్ కొనుగోలు సమయంలో చిన్న టిప్ పాటిస్తే ప్రయాణ సమయంలో మనకు కలిగిన నష్టాన్ని కవర్ చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో విమాన ప్రయాణికులు టిక్కెట్ బుకింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకుందాం. దేశీయ లేదా అంతర్జాతీయ గమ్యస్థానాలకు ప్రయాణాలను ప్లాన్ చేస్తున్నప్పుడు చాలా మంది భారతీయ ప్రయాణికుల మనస్సుల్లో ప్రయాణ బీమాను కొనుగోలు చేయాలనే ఆలోచన చాలా అరుదుగా వస్తుంది. బడ్జెట్ పరిమితుల కారణంగా వారు తరచుగా దీనిని భరించలేని లగ్జరీగా భావిస్తారు. అయితే వాతావరణ మార్పుల నేపథ్యంలో విమానం క్యాన్సిల్ అయితే మనకు కలిగే నష్టాన్ని బీమా ద్వారా భర్తీ చేసుకోవచ్చని నిపుణులు వివరిస్తున్నారు. ప్రయాణ బీమా సాంప్రదాయకంగా వైద్య అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, సామగ్రి లేదా పత్రాల నష్టాన్ని కవర్ చేస్తున్నారు. ఇటీవల కాలంలో వాతావరణ సంబంధిత అంతరాయాల సమయంలో ప్రయాణ బీమా ప్రాముఖ్యతను చాలా మంది ఎక్కువగా పరిశీలిస్తున్నారు. ప్రతికూల వాతావరణంతో సహా వివిధ కారణాల వల్ల విమానాలు రద్దు చేసే అవకాశం ఉంటుంది. అందువల్ల ట్రిప్ రద్దు లేదా ఆలస్యం వంటి పరిణామాలను ప్రయాణ బీమా కవర్ చేస్తుందని నిపుణులు చెబుత్తున్నారు. అలాగే ప్యాకేజీ ట్రిప్‌లలో టూర్ ఆపరేటర్లు రద్దు చేసిన వాటిని చాలా పాలసీల కింద తిరిగి పొందలేమని కూడా వివరిస్తున్నారు. వరదలు లేదా భారీ వర్షం వంటి తీవ్రమైన వాతావరణ సంఘటనల సమయంలో విమాన ఆలస్యం, ట్రిప్ రద్దు అనేది అత్యంత సాధారణ క్లెయిమ్‌లుగా ఉంటాయి. ఇలాంటి సంఘటనలు ప్రయాణ ప్రణాళికలను నేరుగా దెబ్బతీస్తాయి. అలాగే పేర్కొన్న కనీస సమయాన్ని మించిపోతే బీమా క్లెయిమ్ చేసుకోవచ్చు. ముఖ్యంగా పాలసీదారుడు విదేశాల్లో ఉన్నప్పుడు నష్టం జరిగితే ప్రయాణ అంతరాయాలను కవర్ చేయడమే కాకుండా భారతదేశంలో కూడా బీమా క్లెయిమ్ అయ్యేలా రక్షణ కల్పించే పాలసీలను ఎంచుకోవాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. ఇటీవల కాలంలో కరోనా మహమ్మారి తర్వాత వాతావరణ అంతరాయం మధ్య ప్రయాణికులు మరింత బలమైన బీమాను ఎంచుకుంటున్నారని నిపుణులు వివరిస్తున్నారు. చాలా మంది వైద్య ఖర్చులు, మోసం లేదా చివరి నిమిషంలో రద్దులను కవర్ చేయడానికి 2,50,000 డాలర్లు నుంచి 5,00,000 డాలర్ల వరకు అధిక మొత్తంలో బీమా ఉన్న పాలసీలను ఇష్టపడుతున్నారని పేర్కొంటున్నారు.

# ప్రయాణికులకు అలర్ట్ ఐఆర్‌సీటీసీ కీలక నిర్ణయం ఇలా చేయకపోతే తత్కాల్ టికెట్స్ బుక్ చేయలేరు



నాన్-ఏసీ కేటగిరీలో మే 24 నుండి జూన్ 2 వరకు ప్రతిరోజూ సగటున 1,18,567 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో బుక్ అయినట్లు రైల్వేలు తెలిపాయి. వాటిలో 4,724 టిక్కెట్లు, అంటే మొత్తం టిక్కెట్లలో 4%. మొదటి నిమిషంలోనే బుకింగ్ జరిగాయి. రెండవ నిమిషంలో 20,786 టిక్కెట్లు సాధారణంగా రైలు ప్రయాణం చేయాలంటే ముందుగా టికెట్స్ బుక్ చేసుకుంటాము. అలాగే ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో లేదా టికెట్ బుకింగ్ లేని సమయంలో తత్కాల్ టికెట్ల కోసం ప్రయత్నం చేస్తుంటారు. ఈతత్కాల్ టికెట్ బుకింగ్ కోసం రైల్వేలు త్వరలో ఈ-ఆధార్ వెరిఫికేషన్ పనిని ప్రారంభించబోతున్నాయి. దీని ద్వారా నిజమైన ప్రయాణికులు అవసరమైన సమయంలో కన్ఫర్మ్ చేసిన టిక్కెట్లను పొందవచ్చు. దీనికి సంబంధించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ టిట్ చేశారు. తత్కాల్ టికెట్ బుకింగ్ మొదటి 10 నిమిషాల్లో ఆధార్‌తో అనుసంధానించబడిన టిక్కెట్లను బుక్ చేసుకునే వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు రైల్వేలు కూడా తెలిపాయి. తత్కాల్ విండో తెరిచిన మొదటి 10 నిమిషాల్లో అధీకృత ఏజెంట్లు కూడా సిస్టమ్‌లో టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి అనుమతించరు. అటువంటి పరిస్థితిలో ఆధార్‌తో అనుసంధానించిన అకౌంట్లు ఉన్న వ్యక్తులు టిక్కెట్లను బుక్ చేసుకోవడంలో మరింత సౌలభ్యాన్ని కలిగి ఉంటారని రైల్వే ప్రకటన తెలిపింది. ఆటోమేటెడ్ సాధనాలను ఉపయోగించి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్ చేసుకునే టికెట్ ఏజెంట్లపై రైల్వేలు ప్రచారం ప్రారంభించాయని మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు . దీని కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగిస్తున్నారు. ఇటీవల జరిగిన ఖాతాల దర్యాప్తులో 20 లక్షల ఇతర ఖాతాలు కూడా అనుమానాస్పదంగా ఉన్నాయని రైల్వేలు చెబుతున్నాయి. వారి ఆధార్, ఇతర పత్రాలను తనిఖీ చేస్తున్నారు. ప్రస్తుతం వెబ్‌సైట్‌లో 13 కోట్లకు పైగా క్రియాశీల సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. వీటిలో ఆధార్‌తో లింక్ చేయబడిన ఖాతాల సంఖ్య 1.2 కోట్లు.


**ఈ ఆటో డ్రైవర్ నెలకు రూ.8 లక్షలు సంపాదిస్తున్నాడు.. ఎలాగో తెలిస్తే ఆశ్చర్యపోతారు!**

ఇప్పుడు ఆధార్‌తో ప్రామాణీకరించని ఈ 11 కోట్ల 80 లక్షల ఖాతాలన్నింటిపై ప్రత్యేక దర్యాప్తు చేయాలని నిర్ణయించింది. అనుమానాస్పదంగా కనిపించే అన్ని ఖాతాలను బ్లాక్ చేస్తారు. తత్కాల్, ప్రీమియం తత్కాల్ సేవల కింద నిజమైన ప్రయాణికులకు మాత్రమే టిక్కెట్లు లభించేలా రైల్వేలు ప్రయత్నిస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో తత్కాల్ బుకింగ్ మొదటి 10 నిమిషాల్లో తమ ఖాతాలను ఆధార్‌తో లింక్ చేసే ఖాతాదారులకు ప్రాధాన్యత లభిస్తుంది.

### తత్కాల్ టికెట్లకు ఎంత డిమాండ్ ఉంది?

ప్రతిరోజూ దాదాపు 2.25 లక్షల మంది ప్రయాణికులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల నుండి తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకుంటున్నారని అధికారులు తెలిపారు. మే 24 నుండి జూన్ 2 వరకు ఆన్‌లైన్ తత్కాల్ టికెట్ బుకింగ్ సరళిని విశ్లేషించారు. %ూజ% క్లాస్‌లో మొత్తం సగటున 1,08,000 టిక్కెట్లలో మొదటి నిమిషంలో 5615 టిక్కెట్లు మాత్రమే బుక్ అయినట్లు తేలింది. విండో తెరిచిన రెండవ నిమిషంలో 22,827 టిక్కెట్లు బుక్ అయ్యాయి. %ూజ% పోలీస్ క్లాస్ విండో తెరిచిన మొదటి 10 నిమిషాల్లో ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో సగటున 67,159 టిక్కెట్లు బుక్ అయ్యాయి. ఇది ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో బుక్ చేయబడిన మొత్తం టిక్కెట్లలో 62.5%. ఏసీ క్లాస్ విండో తెరిచిన మొదటి గంటలోనే 92,861 టిక్కెట్లు బుక్ అయ్యాయి. ఇది ఏసీ క్లాస్‌లో ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న మొత్తం టిక్కెట్లలో 86% ఉన్నాయి. అలాగే 4.7% టిక్కెట్లు విండో తెరిచిన మొదటి గంట నుండి 4వ గంట మధ్య బుక్ అయ్యాయి. 6.2% టిక్కెట్లు నాల్గవ గంట నుండి పదవ గంట మధ్య అమ్ముడయ్యాయి. మిగిలిన 3.01% టిక్కెట్లు విండో తెరిచిన 10 గంటల తర్వాత బుక్ అయ్యాయి. నాన్-ఏసీ కేటగిరీలో మే 24 నుండి జూన్ 2 వరకు ప్రతిరోజూ సగటున 1,18,567 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో బుక్ అయినట్లు రైల్వేలు తెలిపాయి. వాటిలో 4,724 టిక్కెట్లు, అంటే మొత్తం టిక్కెట్లలో 4%. మొదటి నిమిషంలోనే బుకింగ్ జరిగాయి. రెండవ నిమిషంలో 20,786 టిక్కెట్లు. అంటే మొత్తం టిక్కెట్లలో 17.5% అమ్ముడయ్యాయి. విండో తెరిచిన మొదటి 10 నిమిషాల్లోనే 66.4% టిక్కెట్లు అమ్ముడయ్యాయి.

# ఆ ప్రభుత్వం సంచలన నిర్ణయం.. ఇక అర్ధరాత్రి ఆన్‌లైన్ గేమింగ్ ఆడలేరు!



పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చిన మద్రాస్ హైకోర్టు.. ప్రైవసీ హక్కు సంపూర్ణమైనది కాదని పేర్కొంది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సహేతుకమైన పరిమితులు విధించవచ్చు. ఖాళీ సమయాల్లో లాగిన్‌ను నిషేధించడం తప్పనిసరి చర్య అని కోర్టు పేర్కొంది. ఈ సమయం సాధారణంగా నిద్ర.. గత కొన్ని సంవత్సరాలుగా ఆన్‌లైన్ గేమింగ్ దేశంలో బాగా ప్రాచుర్యం పొందింది. కానీ తమిళనాడులో ఆన్‌లైన్ గేమ్‌లు ఆడటం కష్టంగా మారింది. ఇప్పుడు గేమర్‌లు అర్ధరాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు గేమ్‌లోకి లాగిన్ అవ్వలేరు. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ గేమర్‌లను కఠినంగా నియంత్రించడానికి కొత్త చట్టాన్ని రూపొందించింది. దీని కోసం ప్రభుత్వం రాష్ట్రంలో తమిళనాడు ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ నిబంధనలు, 2025ని అమలు చేసింది. దీని కింద గేమర్‌లు అర్ధరాత్రి ఆన్‌లైన్ గేమ్‌లు ఆడలేరు. మద్రాస్ హైకోర్టు కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించింది. ఆటలో డబ్బు సంపాదించడానికి రుణాలు తీసుకొని కూడా ప్రజలు ఆన్‌లైన్ గేమ్‌లు ఆడతారు. దీని దుష్ప్రభావం ఏమిటంటే గేమర్‌లు అప్పుల ఉచ్చులో చిక్కుకుంటారు. అలాగే, ఆధార్ ఆధారిత ధృవీకరణ చేయించుకోవడం తప్పనిసరి. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యపై మద్రాస్ హైకోర్టు స్పందించింది. ఏ చర్యలు తీసుకున్నారో, భారతదేశంలో గేమింగ్ పరిశ్రమ ఎంత పెద్దదో తమకు తెలియజేయాలని పేర్కొంది.

**ఈ ఆటో డ్రైవర్ నెలకు రూ.8 లక్షలు సంపాదిస్తున్నాడు.. ఎలాగో తెలిస్తే ఆశ్చర్యపోతారు!**

ఖాళీ సమయాల్లో ఆన్‌లైన్ ఆటలపై నిషేధం!

తమిళనాడు ప్రభుత్వం ఆన్‌లైన్ రియల్ మనీ గేమ్‌లపై విధించిన నిబంధనలను మద్రాస్ హైకోర్టు ధృవీకరించింది. ప్రభుత్వం అర్ధరాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు అలాంటి గేమ్‌లను నిషేధించింది. దీని అర్థం ఇప్పుడు గేమర్‌లు ఖాళీ సమయాల్లో ఆన్‌లైన్ గేమ్‌లను ఆడలేరు. దీనితో పాటు, గేమర్‌లు ఇప్పుడు గేమ్స్ ఆడటానికి ఆధార్ ఆధారిత %ఖ్జ% ధృవీకరణ చేయవలసి ఉంటుంది.

### పిటిషనర్ వైపు

తమిళనాడు ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ నిబంధనలు, 2025 ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా, గోప్యతకు విరుద్ధమని పిటిషనర్ పేర్కొన్నారు. ఐటీ చట్టం కిందకు వచ్చే అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం చట్టాలు చేయలేదని ఆయన అన్నారు. ఈ హక్కు కేంద్రానికి ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆమోదించిన ఇతర పత్రాలతో కూడా ధృవీకరణ సాధ్యమే కాబట్టి %ఖ్జ% కోసం ఆధార్ తప్పనిసరి చేయడం కూడా అన్యాయని పేర్కొన్నారు.

### కోర్టు ఏం చెప్పింది?

పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చిన మద్రాస్ హైకోర్టు.. ప్రైవసీ హక్కు సంపూర్ణమైనది కాదని పేర్కొంది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సహేతుకమైన పరిమితులు విధించవచ్చు. ఖాళీ సమయాల్లో లాగిన్‌ను నిషేధించడం తప్పనిసరి చర్య అని కోర్టు పేర్కొంది. ఈ సమయం సాధారణంగా నిద్ర, మానసిక విశ్రాంతి అవసరం. ఈ సమయంలో గేమింగ్‌ను అనుమతించడం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఈ నియమం రాష్ట్ర పరిధిలో ఉందని వ్యాఖ్యానించింది.

### ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ విలువ రూ.30,747 కోట్లు:

ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం.. భారతదేశంలో ఆన్‌లైన్ గేమింగ్ రంగం 2029 నాటికి రెట్టింపు అయి రూ.75,000 కోట్లకు చేరుకుంటుంది. ఇది ప్రధానంగా రియల్ మనీ గేమ్‌ల ఆధిపత్యంలో ఉంటుంది. శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన గేమ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్ లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2024లో భారతదేశ ఆన్‌లైన్ గేమింగ్ మార్కెట్ ఆదాయం రూ.30,747 కోట్లుగా ఉంటుందని, ఇందులో రియల్ మనీ గేమింగ్ విభాగం దాదాపు 86% వాటాను కలిగి ఉంటుందని పేర్కొంది.

# ఈ ఆటో డ్రైవర్ నెలకు రూ.8 లక్షలు సంపాదిస్తున్నాడు ఎలాగో తెలిస్తే ఆశ్చర్యపోతారు!



తన వీసా అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నప్పుడు రూపానీ ఈ అనుభవాన్ని పంచుకున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా, ఎంబసీలో లాకర్ లేదా ఆప్షన్ అందుబాటులో లేనందున బ్యాగ్‌ను లోపలికి తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆయన లింక్డ్ఇన్‌లో రాశారు. అప్పుడు ఫుట్‌పాత్‌పై నిలబడి ఉన్న ఒక ఆటో డ్రైవర్ స్మార్ట్ స్ట్రీట్ బిజినెస్ అంటే ఇదేనేమో.. ప్రపంచంలో పరిస్థితుల ముందు కుప్పకూలిపోయే వ్యక్తులు చాలా మంది ఉన్నారు. అయితే పరిస్థితులకు బానిసలుగా మారని, తమకంటూ కొత్త మార్గాన్ని ఏర్పరచుకోని వ్యక్తులు కొందరు ఉన్నారు. నేటి కాలంలో ఉద్యోగాల కోసం చాలా పోటీ ఉంది. ఒక వైపు, వంటి సంస్థల నుండి చదువుకున్న వారు మంచి ప్యాకేజీ కోసం తిరుగుతున్నప్పుడు, ముంబైకి చెందిన ఒక ఆటో డ్రైవర్ నెలకు 5 నుండి 8 లక్షల రూపాయలు సంపాదిస్తున్నాడు. ఎలాంటి కష్టపడకుండానే సంపాదిస్తున్నాడు. అతను చాలా సులభమైన సూత్రాన్ని పాటిస్తున్నాడు. అదేంటో తెలుసుకుందాం.

### ఆటో నడపకుండానే లక్షల సంపాదన

ముంబైకి చెందిన ఈ ఆటో డ్రైవర్ నెలకు 5 నుండి 8 లక్షల రూపాయలు సంపాదిస్తున్నాడు, అది కూడా ఆటో నడపకుండానే. చార్టర్డ్ అకౌంటెంట్లు, పెద్ద ఇంజనీర్లు కూడా ఇంత ఆదాయం సంపాదించలేరు. ఈ ఆటో డ్రైవర్ ఎటువంటి యాప్‌ను ఉపయోగించడు లేదా నిధులు లేదా సాంకేతిక పరిజ్ఞానం సహాయం తీసుకోడు. ప్రతిరోజూ అతను ముంబైలోని అమెరికన్ ఎంబసీ ముందు తన ఆటోను పార్క్ చేసి, అక్కడ ప్రజలు తమ బ్యాగులను ఉంచుకుంటున్నాడు. ఇది అతనికి ఆదాయాన్ని సంపాదిస్తుంది. లెన్స్‌కార్ట్ నాయకుడు రాహుల్ రూపానీ లింక్డ్ఇన్‌లో పోస్ట్ చేయడం ద్వారా ఈ సమాచారాన్ని పంచుకున్నారు.

**ఇక ఈ ఫోన్‌లలో యూట్యూబ్ పని చేయదు.. మీ మొబైల్ కూడా ఉందా?**

**ఆదాయం ఇలా వస్తుంది**

తన వీసా అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నప్పుడు రూపానీ ఈ అనుభవాన్ని పంచుకున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా, ఎంబసీలో లాకర్ లేదా ఆప్షన్ అందుబాటులో లేనందున బ్యాగ్‌ను లోపలికి తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆయన లింక్డ్ఇన్‌లో రాశారు. అప్పుడు ఫుట్‌పాత్‌పై నిలబడి ఉన్న ఒక ఆటో డ్రైవర్ ఒక సరళమైన పరిష్కారాన్ని సూచించాడు. అతను, "సార్, నాకు బ్యాగ్ ఇవ్వండి. నేను దానిని సురక్షితంగా ఉంచుతాను, ఇది నా రోజువారీ ఛార్జీ. ఛార్జీ రూ. 1000" అని అన్నాడు. డ్రైవర్ ప్రతిరోజూ తన ఆటోను రాయబార కార్యాలయం వెలుపల పార్క్ చేసి, ఒక్కో కస్టమర్‌కు రూ.1000కి బ్యాగులు ఉంచుకునే సౌకర్యాన్ని కల్పిస్తాడని రూపానీ చెప్పారు. అతనికి రోజుకు 20 నుండి 30 మంది కస్టమర్లు ఉంటే, అతను రూ.20,000 నుండి 30,000 వరకు సంపాదిస్తాడు. అంటే నెలలో మొత్తం 5 నుండి 8 లక్షల రూపాయలు సంపాదిస్తాడు, అది కూడా ఆటో నడపకుండానే.

### తెలివైన మార్గం:

తన ఆటోలో చట్టబద్ధంగా 30 సంచులను ఉంచుకోలేనందున, లాకర్ స్థలం ఉన్న స్థానిక పోలీసు అధికారితో భాగస్వామ్యం కుదుర్చుకున్నానని రూపానీ చెప్పారు. సంచులను అక్కడ సురక్షితంగా మరియు చట్టబద్ధంగా నిల్వ చేస్తారు. ఆటో కేవలం ఒక గరాటులా పనిచేస్తుంది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com